రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

రైతాంగ సమస్యలపై అన్ని పక్షాలు ఏకం కావాలి

- రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రం మూడో స్థానం
- సీమ గర్జనతో ప్రజలను మభ్య పెట్టడం తగదు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ
- సిపిఎం సంఘీభావం

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, చిత్రంలో సిపిఐ నాయకులు, తదితరులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రైతుల సమస్యలపై అన్ని రాజకీయ పక్షాలు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. దేశంలోనే రైతులు ఆత్మహత్య చేసుకున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటు న్నారో అర్థమవుతుందన్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నాలుగు బృందాలుగా ఈనెల 16న చేపట్టిన పాదయాత్ర మంగళవారం కర్నూలుకు చేరుకుంది. కర్నూలు బళ్లారి చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో కె. రామకృష్ణ, ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్యలు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, బి.రామాంజనేయులు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, రైతు సంఘం నాయకులు బస్తీపాడు రామచంద్ర రెడ్డి, రైతు కూలి సంఘం నాయకులు నరసింహులు, ఎస్‌యుసిఐ నాయకులు నాగన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్ తోపాటు పలువురు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. కె. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో దాదాపుగా 32 రకాల పంటలను రైతులు సాగు చేస్తారన్నారు. ఈ ఏడాది రైతులు సాగుచేసిన టమోటా పత్తి ఉల్లి పంటలకు మద్దతు ధర లేక నష్టపోయారన్నారు. ఇటీవల కర్నూలులో అధికార పార్టీ నేతలు సీమగర్జన పేరుతో కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహించారన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు సిపిఎం, సిపిఐ లు సంపూర్ణం గా మద్దతు తెలియజేస్తున్నాయని అన్నారు. టిడిపి కాంగ్రెస్ పార్టీలు మాత్రం బెంచ్‌ఏర్పాటుకు మద్దతు తెలిపాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపికి శాసనసభలో ఎవరి అడ్డంకి లేదన్నారు. అలాంటప్పుడు సీమ గర్జనలు అంటూ ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. ఈ ప్రాంతం పరిధిలో ఉన్న ప్రాజెక్టులను కాలువలను వెంటనే పూర్తి చేసేందుకు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇద్దరు మంత్రులుంటే ఒకరు ఆలూరుకు పరిమితమైతే, మరొకరు ఢిల్లీకి పరిమితమయ్యారని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గడపగడపకు కార్యక్రమం కాకుండా రైతుల పొలాలను సందర్శించాలన్నారు. రైతాంగ సమస్యలపై జరిగే పోరాటంలో టిడిపి, జనసేన, కాంగ్రెస్ అన్ని పక్షాలు ఏకం కావాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. రావులవెంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంద న్నారు. రాష్ట్రంలో కూడా జగన్మోహన్‌రెడ్డి అదేవిధం గా పనిచేస్తున్నారన్నారు. పి.రామచంద్రయ్య, జి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా పత్తిసాగు కొనసాగుతుంద న్నారు. ఈ ఏడాది రైతులు వేసిన పంటలన్నీ నాశనమయ్యాయన్నారు. అనేక కంపెనీలు సరఫరా చేసిన పత్తివిత్తనాలు కల్తీవికావడంతోనే దిగుబడులు రాలేదన్నారు. మాండూస్ తుఫాన్ వల్ల జిల్లాలో ఎలాంటి నష్టం జరిగలేదని వ్యవసాయ శాఖ జెడి విన్నవించడం సరైంది కాదన్నారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా శిబిరం దగ్గరకు జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు వచ్చి ఎపి రైతు సంఘం ప్రతినిధుల నుండి వినతి పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం, సిపిఐ జిల్లా నాయకులు రసూల్, లెనిన్ రంగనాయుడు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

భూ రీ సర్వే పనులతో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. అక్కడున్న రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించారు. రైతులతో రీ సర్వే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కడిమెట్లలోని జగనన్న కాలనీ పనులను పరిశీలించారు. అక్కడ అపరిశుభ్రంగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శి పై అసహనం వ్యక్తం చేశారు . రైతులు రీ సర్వే ద్వారా పరిధిలో కోర్టు పరిధిలో ఉన్న భూమి వివరా లు పరిష్కారం ప్రశ్నించగా కోర్టులో పరిష్కారం తర్వాతనే అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మిగనూరు తహశీల్దార్ జయన్న, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిసి డాక్టర్ వేణుగోపాల్

విజయవాడకు రెగ్యులర్, ఇంటర్ సిటీ రైలు నడపండి

- దక్షిణ మధ్య రైల్వే జీఎం కు సిపిఎం జిల్లా కమిటి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు నుండి విజయవాడకు రెగ్యులర్, ఇంటర్ సిటీ రైలు నడపాలని మంగళవారం కర్నూలుకు వచ్చిన సౌత్ ఇండియా రైల్వే జనరల్ మేనేజర్ కు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెవి.నారాయణ, నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు జీఎంకు వివరిస్తూ, ఉమ్మడి రాష్ట్ర మొదటి రాజధాని కర్నూలు అనీ, కర్నూలు జిల్లాకు రైలు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటిగా అనేకపోరాటాలు చేసినందున కర్నూలు నాటి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌కు ఇంటర్ సిటీ రైలు నడిపారన్నారు. ఆకోరిక తీరకముందే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోవటం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కావటంతో కర్నూలు ప్రజలకు మళ్ళీ కష్టాలు వచ్చాయన్నారు. ఇప్పటికే సిపిఎం జిల్లా కమిటీగా రెగ్యులర్ రైలు వేయాలని ఆందోళనలు చేస్తున్న ఫలితంగానే వారంలో మూడు రోజులు మాత్రమే రైలు సౌకర్యం ఉందన్నారు. కర్నూలు (అమరావతి) విజయవాడకు రెగ్యులర్ రైలు నడపాలని, కాచిగూడ నుండి వయా గుంటూరు వెళ్లే రైలు విజయవాడ వరకు పొడగించాలన్నారు. కర్నూలు విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలని జిఎంకు తెలిపారు. అదే విధంగా మంత్రాలయం నుండి కర్నూలు మీదుగా శ్రీశైలం, కర్నూలు నుండి ఓర్వకల్లు మీదుగా నంద్యాలకు రైల్వే లైన్ వేయాలని, మహబూబ్ నగర్ నుండి డోన్ వరకు డబుల్ లైన్ వేయాలని వారు కోరారు. ఇందుకు జిఎం స్పందిస్తూ, మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని, అమరావతికి రెగ్యులర్ రైలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వినతి పత్రం ఇస్తున్న పి నిర్మల, నారాయణ

కెజిబివిలో మెరుగైన విద్యా బోధన

ఎపిసి డాక్టర్ కె వేణుగోపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కెజిబివి పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించాలని సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ప్రిన్సిపల్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి కెజిబివిలో ఆర్వో ప్లాంట్ ఖచ్చితంగా ఉపయోగించాలని ఏదైనా మరమ్మతులు ఉన్నట్లయితే మెయింటెనెన్స్ గ్రాంట్ నుంచి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. డ్రెయినేజీ వ్యవస్థలో ఏవైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. డ్రెయినేజీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. బాలికల హైజినిక్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ జ్యోతిర్మయి పరిపాలనపరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.

సంక్షేమ రారాజు సిఎం జగన్ : మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో సంక్షేమ రారాజు ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డినేనని నగర మేయర్ బివై. రామయ్య అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపి బుట్టా రేణుక లు నగరంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ముందుగా 19వ వార్డు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ మున్సిపల్ పార్క్, 40వ వార్డు బాలాజీ నగర్ శిరిడీ సాయిబాబా ఆలయం పక్కన, 44వ వార్డు పంప్ హౌస్ ప్రహరీ గోడ వద్ద, 6వ వార్డు గడ్డస్ట్రీట్ అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర, 32వ వార్డు ముజఫర్ నగర్‌లో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ రాజకీయ ప్రయాణంలో ఊహించని మలుపులు, ఎదురొచ్చిన అడ్డంకులు, ఆటంకాలు, రాజకీయ కుట్రలు, కుతంత్రాలు దుర్మార్గాలపై ఎదురు పోరాటం చేసి వాటన్నింటిని ప్రజాభిమానమనే ఆయుధంతో పక్కకు తోసేసిన వ్యక్తి జగన్ అన్నారు. అనితరసాధ్యమైన రాజకీయ ప్రస్థానం ఆయన సొంతమని, తండ్రిబాటలో తిరుగులేని నేతగా ఎదిగి నేడు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. జగన్ ది ట్రూ లీడర్ అని అదే ఆయనకు శ్రీరామ రక్ష అన్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్ రెడ్డి, హార్టికల్చర్ ఎడి. సుజాత, కార్పొరేటర్లు విక్రమసింహా రెడ్డి, లక్ష్మీరెడ్డి, నిలోఫర్, రాజేశ్వర్‌రెడ్డి, సాన శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, కృష్ణకాంత్ రెడ్డి, క్రైప పద్మలత, మాధూరి, సాంబ శివరావు, శ్రీనివాసరావు, సత్యానారాయణమ్మ, లక్ష్మీకాంత రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలను నాటుతున్న మేయర్ బివై రామయ్య, నాయకులు, తదితరులు

మొక్కలు నాతుగున్న ప్రిన్సిపల్ డాక్టర్ కళాశావతి

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక బి క్యాంపులో ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి మొక్కలు నాటారు. విద్యార్థులు కూడా తప్పనిసరిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ కమ్లి నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసూదన్, వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకల్లో పిబివి.సుబ్బయ్య ,సిబ్బంది, విద్యార్థులు

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వారోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మాధవినగర్‌లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు, రెవెన్యూకాలనీ లోని రవీంద్ర టాలెంట్ స్కూల్స్‌లో కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులకు గణితంపై మక్కువ పెరిగేందుకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామన్నారు. క్విజ్ పోటీలు నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి, పోటీతత్వం మెరుగుపడుతుందన్నారు. వక్తృత్వ పోటీలు నిర్వహించడం వలన వాక్చాతుర్యం, అనర్గళంగా మాట్లానే తత్వం పెరుగుతుందన్నారు. క్విజ్ పోటీలో 10 టీములు పాల్గొనగా ప్రథమస్థానంలో బ్రిలియంట్ టీమ్ విద్యార్థులు మస్రత్ సుల్తానా, సాయి లోహిత్, ప్రియదర్శిని, దామోదర్, సాధిక్, షాహిద్ ద్వితీయస్థానంలో ఐకానిక్ టీమ్ విద్యార్థులు శ్రీపాదవల్లభ, సృజన్, మహేష్, ప్రియమణి, మహీన్ లు నిలిచారు. విజేతలందరిని సుబ్బయ్య అభినందించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

జర్నలిస్టులకు రైల్వే ప్రయాణంలో రాయితీ పునరుద్ధరించాలి

- రైల్వే జిఎం. అరుణ్ కుమార్ జైన్ కు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

రైల్వే జిఎం. అరుణ్ కుమార్ జైన్ కు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

వర్కింగ్ జర్నలిస్టులకు రైల్వే ప్రయాణానికి సంబంధించి రైల్వే పాస్‌లకు రాయితీ తక్షణమే అమలుకు చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ కర్నూలు జిల్లా , నగర కమిటీ ఆధ్వర్యంలో వినతిని అందించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు శివ కుమార్ , ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ కరోనా కోవిడ్ తరువాత రైల్వే పాస్ రాయితీ తొలగించారని, జర్నలిస్టులకు వృత్తి రీత్యా సమాచార సేకరణకు వెసులుబాటుగా ఉన్న రాయితీని తీసివేశారన్నారు. అందుకుగాను వర్కింగ్ జర్నలిస్టులు రైల్వే ప్రయాణాల్లో తిరగలేని పరిస్థితి ఉందన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరణ చేయాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టులు కోవిడ్ లాంటి భయంకర పరిస్థితుల్లో కూడా పని చేశారని, ఇందులో చాలా మంది జర్నలిస్టులు కరోన కారణంగా మరణించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులను ఆదుకోవడంలో విఫలమయ్యాయవి, రైల్వే ప్రయాణాల్లో అయినా రాయితీ అమలు చేయాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్లీపర్ క్లాస్, ఆ పై తరగతుల్లో ఇప్పుడున్న 50 శాతం రాయితీని 75 శాతానికి పెంచాలని, గరీబ్ రథ్ రైళ్లలో, తత్కాల్ టికెట్స్ పై రాయితీ వర్తింపజేయాలన్నారు. రిజర్వేషన్లలో జర్నలిస్ట్ కోట వర్తింప జేయాలన్నారు. స్పెషల్ రైళ్లలో జర్నలిస్టులకు టికెట్లపై రాయితీ కల్పించాలని, ఆన్ లైన్, మొబైల్ యాప్ పొందే వాళ్లకు జర్నలిస్టులు రాయితీ పొందేం దుకు ప్రెస్ కరెస్పాండెన్స్ రాయితీ ఆప్షన్ పెట్టాలని కోరారు. దీనికి రైల్వే జి.ఎం అరుణ్ కుమార్‌జైన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని మా నుండి ఈ వినతిని కేంద్రానికి పంపుతామన్నారు. నగర ఉపాధ్యక్షులు విద్య సాగర్, నగర సహాయ కార్యదర్శి చెన్నయ్య, నగర నాయకులు విజయ్ కుమార్, రవి బాబు, అసిఫ్, శ్రీనివాసులు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ముడుమాలలో ఎరువుల మందుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం ముడుమాలలో ఎఒ మల్లేష్ కుమార్ మంగళవారం ఎరువుల,మందుల దుకాణాలను తనిఖీ చేశారు. అక్కడే పరీక్షాకేంద్రాలకు ఆయా ఎరువులు, మందుల నమూనాలను సేకరించి విజయవాడ నిర్ధారణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. నాణ్యమైన ఎరువులు మందులు మాత్రమే రైతులకు అమ్మాలని ఏదైనా లోపిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హామీతో క్లాప్ డ్రైవర్ల ఆందోళన విరమణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరుతూ సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోల పార్కింగ్ స్థలంలో ఆటోలు ఆపి డ్యూటీకి వెళ్లకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారేళ్ల రామాంజనేయులు (విజయ్), సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎం.రాజశేఖర్, రాజగోపాల్, రామకృష్ణ, షరీఫ్‌లు పాల్గొన్నారు. రామాంజనేయులు (విజయ్), రాజగోపాల్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల కు, రెడ్డి ఎంటర్ ప్రైజెస్ ఏజెన్సీ వారు 5 నెలల నుండి 2 నెలల వరకు జీతాలు పెండింగులో ఉంచడం వలన కార్మికులు కుటుంబ పోషణకు చాలా ఇబ్బంది పడుతూ పస్తులుండి పనిచేయాల్సి వస్తుందన్నారు. ఎన్నిసార్లు ఏజెన్సీ వారికి విన్నవించినా , మున్సిపల్ అధికారులకు కమిషనర్‌కు కార్మికుల బాధలు చెప్పిన పట్టించుకోవడంలేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయిన ఏజెన్సీలు రద్దు చేయక పోగా, కొత్త ఏజెన్సీలను ఏర్పాటు చేసి కార్మికులను నష్టం చేసే పద్ధతిని వైసిపి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందనివిమర్శించారు, వైయస్ఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి చెత్త సేకరిణ కోసం ఏర్పాటు చేసిన క్లాప్ డ్రైవర్లకు 5 నెలల నుండి 2 నెలల వరకు జీతాలు రాకపోగా10నెలల నుండి ఇఎస్ఐ, ఇపిఎఫ్ జీతములో కట్ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు కార్మికుల అకౌంటులో వేయలేదన్నారు. వారికీ అకౌంట్ నెంబర్ కూడా ఇవ్వకపోవడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. జీతాలు ఇచ్చే వరకు ఆటోలు తీసేది లేదని క్లబ్ డ్రైవర్లు బీస్మించి కూర్చోవడంతో ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కార్మికుల దగ్గరకు వచ్చి ఈ నెలాఖరు లోపు పెండింగ్ జీతాలు ఇఎస్ఐ, ఇపిఎఫ్ ఇతర సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పని లోనికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

కోర్టు ఉద్యోగ నియామకాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -కర్నూలు లీగల్

జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ ఉద్యోగాల భర్తీ విషయంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష మాత్రమే అంతిమమని మరే ఇంటర్వ్యూ ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వారి అసలైన గుర్తింపు కార్డులు , హాల్‌టికెట్ వెంట తెచ్చుకోవాలని పరీక్ష కేంద్రానికి పొందుపరిచిన సమయంలోపు చేరుకోవాలన్నారు. పరీక్ష సమయానికి 15 నిమిషాలు ముందు గేటు క్లోజ్ చేస్తారన్నారు. తర్వాత పరీక్ష ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా ప్రవేశం లేదని తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 21 నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్ష హాల్ టికెట్ డౌన్లోడ్ కానీ అభ్యర్థులు 0863-2372752 హెల్ప్ లైన్ సంఖ్యకు గానీ హెల్ప్ డెస్క్ hc.apaaij.gov.in కు సంప్రదించాలని సూచించారు. ఉద్యోగ నియామకాలు హైకోర్టు వారు అత్యంత కట్టుదిట్టంగా ఆన్లైన్ విధానం ద్వారా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను నియమిస్తామనే విషయాన్ని గమనించాలని కోరారు.

వేదవతి ప్రాజెక్ట్ సాధన విజయవంతం: కోట్ల

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలూరు పర్యటన విజయవంతం అయిందని, వైసిపి జగన్ కు ఓటు వేసి గెలిపించుకొని మోసపోయామని ప్రజలు చెబుతున్నారని టిడిపి ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ ప్రసంగం ప్రారంభం కాకముందే సభకు హాజరైన ప్రజలు సభా ప్రాంగణం నుంచి బయటకు వస్తున్నారని అన్నారు.. నెలకు ఒక ప్రాజెక్టును రాయలసీమ తెలుగుదేశం పార్టీ నాయకులంఅంతా కలిసి పరిశీలిస్తామన్నారు. వచ్చే నెల అనంతపురం లేదా కడపలో పర్యటించాలని నిర్ణయించుకుంటామని అన్నారు. వైసిపి పతనం దగ్గర్లోనే ఉందని, టిడిపి పర్యటలను ప్రజలు దిగ్విజయం చేస్తున్నారని అన్నా రు.

మైపర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

కర్నూలు కలెక్టరేట్

: మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో ప్రీక్రిస్మస్ వేడుకలు మంగ ళవారం నిర్విమిం చారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆది మూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్ , సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కూడా చైర్మన్, రెవ డాక్టర్ ప్రమోద్ జ్యోషన్ బర్న్ (ఫౌండర్, సీనియర్ పాస్టర్, ఇంటర్నేషనల్ స్పీకర్ రెహమా గ్లోబల్ మినిస్ట్రీస్ కర్నూల్) పాల్గొన్నారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏ పండుగ అయినా అన్నదమ్ముల వలె జరుపుకోవాలన్నారు. నేటి సమాజంలో మత చాందసవాదులు, కొందరు రాజకీయ నాయకులు మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ అన్ని కులాలు మతాలు సమానమన్నారు. అందరూ కలిసికట్టుగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ కె.సురేష్ , అకాడమిక్ డీన్ రాజకుమార్ , విద్యార్థులు, బోధన సిబ్బంది , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదిమూలపు సతీష్

కస్తూర్బా విద్యార్థులతో మంత్రి జయరాం

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి గుమ్మనూర్ జయరాం

ప్రజాశక్తి-ఆలూరు

విద్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గుమ్మనూర్ జయరాం అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణం లో రూ.కోటి 50 లక్షలతో నిర్మిచిన కస్తూర్బా రెసిడెన్సిల్ కళాశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు ద్వారా పాఠశాలాల రూపు రేఖలు మార్చి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను అందిస్తున్నారన్నారు. అంతకు ముందు మంత్రి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. వైద్యుల కొరత తీర్చలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో సోదరులు నారాయణ స్వామి,శ్రీనివాసులు, ఎంపిపీ కురువ శ్రీరాములు, ప్రిన్సిపాల్ సునీత, మండల కన్వీనర్ వీరేశ్, వైస్ ఎంపిపీ భర్త శ్రీధర్,మాజీ జడ్పీటిసి రాంబీమ్ నాయుడు, నాయకులు మాదన్న,వెంకటేష్, కిషోర్,దీపక్, రాజశేఖర్, వీరేశ్, సర్పంచ్ దేవి రెడ్డి, బాబు పాల్గొన్నారు.

గడప గడపలో మంత్రి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప,గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తుమట్లు మంత్రి గుమ్మనూర్ అన్నారు. ఆలూరు పట్టణం 4 వ వార్డు రైతు భరోసా కేంద్రంలో గడప గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయ ఉద్యోగులతో సమీక్ష , అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి వివరించారు.



నూతన కాలమాన పట్టిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

శ్రీమఠం పీఠాధిపతి సుబేంద్ర తీర్థులు, మల్లేల గ్రూపు అధినేత, సామాజిక కార్యకర్త, డాక్టర్ మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు గారి చేతుల మీదుగా కర్నాటక మైసూరుకు సంబంధించిన 'శ్రీనివాస కల్యాణ సేవా సమితి విప్రభాందవరు' కార్యదర్శి శ్రీ గురు రాజా అధ్యక్షతన 2023వ సంవత్సరం నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించారు. మంగళవారం ఎమ్మిగనూరులో విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మైసూరు బ్రాహ్మణ విప్రభాందవరు సేవా సంఘం అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, ప్రతి సంవత్సరం మంత్రా లయం రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మైసూరుకు సంబంధించిన బ్రాహ్మణ విప్రభాందవరు సేవా సంఘం కార్యదర్శి శ్రీగురు రాజా మాట్లాడుతూ మల్లేల గ్రూపు అధినేత, సామాజిక కార్యకర్త, డాక్టర్ మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు ఎంతో మంది అనాధలను అదుకుని తన మానవత్వాన్ని చాటుకున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా కర్నాటక రాష్ట్రంలోనూ ఎంతో మందికి సుపరిచిత వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. కులమతాలకతీతంగా ఈయన సామాజిక సేవలు కొనసాగుతున్నాయని, ఈయన చేతులు మీదుగా 2023వ సంవత్సరం నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్వీ మధుసూదనాచారి, సిఎస్వీ రాఘవేంద్ర, సతీష్, మాచాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను కించపరచిన కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ, ఐద్వా

ప్రజాశక్తి - ఆలూరు

స్పందన కార్యక్రమంలో విద్యార్థులను, విద్యార్థి సంఘాల నాయకులు కించపరచి మాట్లాడిన కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాల ని డివైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి మైన, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు శేఖున్ బి అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన విద్యార్థినీలతో కలిసి ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన తెలిపారు. కార్యక్రమానికి డివైఎఫ్ఐ మండల కమిటీ మద్దతు తెలియజేస్తూ డివైఎఫ్ఐ మైన, మహిళా సంఘం నాయకులు శేఖున్ బి మాట్లాడారు. మండల కేంద్రం అరికెర రోడ్డులో అద్దె భవనంలో కొనసాగుతున్న బిసి మేనేజ్మెంట్ కళాశాలల బాలికల హాస్టల్‌కు విద్యార్థినులు భద్రత కొరకు ఆడపిల్లల విద్య ప్రోత్సాహం కొరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనం ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయాన్ని స్థలాన్ని గర్ల్స్ హాస్టల్‌కు కేటాయించలని స్పందనలో కలెక్టర్‌కు వినతి పత్రం అందచేయడానికి వెళితే కూలీ పని చేసుకొని బతకండి అని కించపరచడం దారుణం అన్నారు. కలెక్టర్ స్థాయిలో ఆ విధమైన పదాలు మాట్లాడం సమంజసం కాదని, వెంటనే కలెక్టర్ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో 12 హాస్టల్‌కు సొంత భవనాలు లేక అద్దె భవనంలో కొనసాగుతుంటే విద్యార్థుల సమస్యల పట్ల జిల్లా కలెక్టర్‌కు చిత్తశుద్ధి లేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అనిపిస్తుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పోతురాజు, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ మండల కన్వీనర్ ఇందు శ్రీ, మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్దన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు నీలకంఠ నాయక్, గిరి మూర్తి, మండల నాయకులు విరుపాక్షి, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ నాయకురాలు సుమలత,రాణి,సునీత,ఉష,రాజేశ్వరి, విద్యార్థినీలు పాల్గొన్నారు. **ఆస్పరి :** స్పందనలో అర్జీ ఇవ్వడానికి వెళ్లిన విద్యార్థి సంఘం నాయకులపై కలెక్టర్ దురసగా మాట్లాడడం సరికాదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ స్కూల్ నుండి విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేష్,వినోద్,మహేంద్ర,శివ కుమార్, రఘు, విద్యార్థు లు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు :** బిసి మేనేజ్మెంట్ హాస్టల్‌ను ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని బాలికల హాస్టల్‌కు కేటాయించాలని వినతి పత్రం అందజేయడానికి వెళితే విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులను కలెక్టర్ దూషించడం సరికాదని, కలెక్టర్ తీరు మార్చుకోవాలని ఎమ్మిగనూరు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాము, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్, కృపానందం, కోటేశ్వరప్ప, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న

వినియోగదారుల హక్కులను ఉపయోగించుకోవాలి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

వస్తు, సామాగ్రి కొనుగోళ్లలో మెలకువలు పాటిస్తూ వినియోగదారులు మేలుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. కన్స్యూమర్స్ డే సందర్భంగా ఆదోని పట్టణంలోనే సాయి జూనియర్ కాలేజ్ నుండి పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. ఎంఆర్పీ ధర అంటే ఎక్కువ విక్రయించనా, కల్తీ వస్తువులతో నకలి విత్తనాలతో మోసం జరిగిన అధికారులను సంప్రదించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం విషయంలో వినియోగదారులు మోసపోవద్దని వివరించారు. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. ర్యాలీలో వినియోగదారుల హక్కులపై అవగాహన, చైతన్యం తెచ్చే విధంగా విద్యార్థులు, వినియోగదారుల ఫోరమ్ సభ్యులు నినాదాలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ఆదోని కన్సుమర్ ఫోరమ్‌ని సంప్రదించవచ్చని ల్లా వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు నదీమ్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వలి బాషా, వినియోగదారుల కమిషన్ సభ్యులు నారాయణ రెడ్డి, నాజిమ కౌసర్, సిపిసి జిల్లా కార్యదర్శి శివ మోహన్ రెడ్డి, సాయి కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ రెడ్డి, వినియోగదారుల సంఘం సభ్యులు రహ్మతుల్లా, క్లాసిక్ గౌస్ నిజామి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

వైసిపి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముగలదొడ్డి గ్రామంలో ఇదేం ఖర్మ -మనరాష్ట్రానికి కార్యక్రమం క్లస్టర్ ఇన్ చార్జ్ జ్ఞానేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి తిరుగుతు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్ఞానేష్, జంపాపురం మాజీ సర్పంచ్ కష్ణా రెడ్డి, ముగలదొడ్డి గ్రామ నాయకులు శ్రీనివాస్,చంద్రహాస్, వీరారెడ్డి,క్రిష్ణా రెడ్డి, హనుమంతు, శివశంకర్, నర్సిరెడ్డి, అయ్యప్ప,ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, చిన్న భూంపల్లి నీలకంఠ, చిన్న నరసింహులు, వెంకటేష్, సజ్జలగుడ్డం నరసింహులు, ఐరన్ గల్ బసవరాజు,తదితరులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు రూరల్ :** మండలంలోని కే. తిమ్మాపురం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాలను తెలుసుకొని వారి మొబైల్ నుంచి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో కే. తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు కే.టి వెంకటేష్, బి గోవిందు, బి.సోమేశ్ నాయుడు, బి.టి గంగన్న, బీ.డీ వీరభద్ర, హరిజన మారెప్ప, కే.ఎంకప్ప గ్రామ కమిటీ పాల్గొన్నారు. **కౌతాళం :** ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ అంటూ చెప్పి అధికారంలో వచ్చిన సిఎం జగన్, అధికారంలోకి వచ్చాక ప్రజలకు మోసం చేశారని మంత్రాలయం టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, టిడిపి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను సూలేకేరి బంటకుంట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న కష్టాలు ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో గ్రామ సర్పంచులకు పంచాయతీలకు నిధులు లేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, నాగిరెడ్డి, మీ సేవ వెంకటేష్, సిద్ధ, టిడిపి మండల నాయకులు సిద్ధప్ప, రామలింగ, బుడదొడ్డి, మళ్లీ ఎంకోబా, కృష్ణ, అబ్దుల్లా, రెహమాన్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్ : మాట్లాడుతున్న నాయకులు

కౌతాళం : ఇంటింటికి ప్రచారం చేస్తున్న నాయకులు

నేడు చిప్పగిరిలో రక్తదాన శిబిరం

: జడ్పీటిసి విరుపాక్షి

ప్రజాశక్తి చిప్పగిరి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జడ్పీటిసి విరుపాక్షి తెలిపారు. మంగళవారం జడ్పీటిసి స్వగ్రాహాములో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పుట్టినరోజు పురస్కరించుకొని అభిమానులు, యువత పెద్ద ఎత్తున రక్తదానం చేస్తున్నారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓర్వలేకనే కోట్ల కుటుంబంపై విమర్శలు : టిడిపి

ప్రజాశక్తి - ఆలూరు

వేదవతి పాదయాత్ర విజయవంతాన్ని చూసి ఓర్వలేక కోట్ల కుటుంబంపై విమర్శిస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణరెడ్డి, బోయ సాధికారిక జిల్లా కన్వీనర్ భాస్కర్,మండల కన్వీనర్ అశోక్ యాదవ్ మాట్లాడుతూనియోజక వర్గంలో చింతకుంట,బాపురం స్కీం, ఎల్ఎల్‌సిని తెచ్చింది కోట్ల కుటుంబమేనని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దరంగా, నాగరాజు, దేవేంద్రప్ప, శేఖర్, హనుమప్ప, రాముడు, వెంకటేష్, సోము,జిలాన్,రామాంజనేయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కౌతాళం

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాలు మేరకు.. మండల పరిధిలోని ఉరుకుంద గ్రామానికి చెందిన తిప్పలదొడ్డి వంకాయల ఈరన్న, శ్రీరాములు అనే వ్యక్తులు కర్ణాటకలోని సిరుగుప్ప సమీపంలో బాగోడి వద్ద వరి నారు కోసం వెళ్లారు. ప్రయాణం సమీపంలో కుడదరహాలు గ్రామ సమీపం వద్ద వస్తున్న సమయంలో కౌతాళం గ్రామానికి చెందిన ఈడిగ రాఘవేంద్ర (రఘు), బాబు అనే వ్యక్తులు ద్విచక్రంపై వెళ్తున్న సమయంలో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఈరన్న అనే వ్యక్తి మృతిచెందగా రఘు బాబులకు తీవ్ర గాయాలకు గురయ్యారు. వీరికి చికిత్స నిమిత్తం బళ్ళారి కు తరలించడం జరిగింది.

పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు మూడురోజుల వేడుకల సందర్భంగా మంగళ వారం రెండవ రోజు మొక్కలు నాటే కార్యక్రమ ంలో భాగంగా పట్టణంలోని న్యూ ఉప్పర కాలనీ, మూనెప్ప నగర్ (రాదాక్రిష్ణ కాలనీ) నందు ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజక వర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్. రఘు, వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి యూకె. వీరేంద్ర, అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ చైర్మన్ షబ్బీర్ ఆహ్మద్, కౌన్సిలర్లు, ఇన్ చార్జు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. **ఆదోని :** రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని పారదోలెందుకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత తెలిపారు. మంగళవారం ఆదోనిలోని 21వ వార్డు మున్సిపల్ పార్కులో కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్లు మహమ్మద్ గౌస్, నర్సింలు, వైసీపీ నాయకుడు జయ మనోజ్ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చలపతి, చిన్న రఘునాథ్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఫయాజ్ అహ్మద్ వసీం, ఉస్మాన్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రమేష్ యాదవ్, మల్లికార్జున, చంద్రారెడ్డి, చిన్న ఉన్నారు. **చిప్పగిరి :** ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సారిదిగా పేరు పొందారని, ఆయన జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో కూడా పండుగ కులాహలం నెలకొందని ఎంపీపీ జూటూరు హేమలత, వైసీపీ కన్వీనర్ గుమ్మనూరు నారాయణ చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, వైసిపి యువ నాయకులు జుటూరు మారయ్య అన్నారు. మంగళవారం జూనియర్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ రూ. 20, వేలు అందజేస్తానని సమావేశంలో ప్రకటించారు. తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ ఎంపీడీవో సుధాకర్ రాజు ఏపీవో మాధవశంకర్ ఏపీఎం నాగార్జున, నాయకులు రంగస్వామి జూనియర్ కాలేజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని : మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

శ్రీ మఠంలో రామానుజ జీయర్

- శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆహ్వానం

ప్రజాశక్తి - మంత్రాలయం

శ్రీమఠంలో శ్రీ రాఘవేంద్రస్వామిని శ్రీ త్రీదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ మంగళవారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీ మఠం అధికారులు స్వాగతం పలికారు.గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు శేష వస్త్రంతో ఫలమంత్రాక్షితలు ఇచ్చి మొమెంటోతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మార్చి ఒకటవ తేదీన కర్నూలులో వెలసిన శ్రీ గోదా రంగనాథస్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులను ఆహ్వానించారు. కర్నూలులో నిర్మిస్తున్న ఆధ్యాత్మిక కేంద్రం గురించి విశేషాలు, శ్రీ గోదా రంగనాథ రామానుజ కూటమి చారిటబుల్ ట్రస్ట్ కర్నూలు వారు చేస్తున్న ధార్మిక సేవా కార్యక్రమాల గురించి వివరించారు.ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోదా రంగనాథ రామానుజ కూటమి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ మారం నాగరాజు గుప్తా, పల్లెర్ల నాగరాజు, పెరుమాళ్ళ బాల సుధాకర్, శ్రీమాన్ మాధవాచార్యులు,కర్నూలు జిల్లా అర్చక సమాఖ్య ప్రతినిధి మంత్రాలయం సూర్యనారాణచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

'టెన్త్' మోడల్ పేపర్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆదోని

మోడల్ పరీక్ష ద్వారా తమ సామర్థ్యమును విద్యార్థులు ప్రదర్శించుకునేందుకు వేదిక అవుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఉప విద్యాధికారి సుకుమార్ తెలిపారు. మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ మోడల్ పేపర్‌ను ఎంఇఒ శివరాములు, యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నూతన పరీక్ష విధానానికి అనుగుణంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు రూపొందించిన మోడల్ పేపర్‌లు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప మాట్లాడుతూ నిష్ణాతులచే రూపొందించిన ఈ మోడల్ పేపర్స్ ప్రతి సబ్జెక్ట్ నాలుగు మోడల్ పేపర్స్‌తో అన్ని సబ్జెక్టులు కలిపి తయారు చేయబడిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తయారుచేసిన ఈ మోడల్ పేపర్స్ ను విద్యార్థులు వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ పుస్తకాలు కావలసినవారు యుటిఎఫ్ నాయకులను సంప్రదించాలని సూచించారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాపయ్య, నరసయ్య గౌడ్, శేకన్న, నారాయణ, జనార్ధన్, రంగన్న, తేజ, నాగేంద్ర, హుసేని, గోపి ,లింగన్న, బసప్ప, జంభులింగయ్య ఉపాధ్యాయులు ఉన్నారు.

లద్దె పురుగు ఉధృతి పట్ల జాగ్రత్త వహించండి : ఎఒ

ప్రజాశక్తి -దేవనకొండ

వేరుశనగ పంటకు ఆశిస్తున్న లద్దేపురుగు ఉధృతి పట్ల రైతులు జాగ్రత్త వహించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ లద్దేపురుగు నివారణకు సస్యరక్షణ చర్యల్లో భాగంగా ఒక ఎకరాకు వరి తవుడు 10 కేజీలు, రెండు కేజీల బెల్లం, సైహాలోత్రిన్ 5 శాతం ఈసీ 250 మిల్లీలీటర్ల నీటితో కలిపి సాయత్రం వేళల్లో చల్లుకోవాలన్నారు. అలాగే లూనాక్స్ 5.4 శాతం ఈసీ 250 మిల్లి లీటర్ల నీటికి 2 కెజీల బెల్లంతో కలిపి పిచికారి చేయాలన్నారు.

పెద్దహేటలో పొలం బడి

ప్రజాశక్తి - హొళగుంద

మండల పరిధిలోని పెద్దహేట గ్రామ పరిధిలోని శేఖరప్ప రైతు గారి పొలంలో వేరుశనగ 35 రోజుల పంటలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఎంటి నాగేష్, ఆర్డీప్ ప్రతినిధి నాగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ తస్లీమ్, రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీప్ నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూసారాన్ని, వాతావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, రవికుమార్ పురుషోత్తం ఎస్‌హెచ్‌జి లీడర్స్, లీడ్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం : ఎస్ఐ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని కోసిగి ఎస్ఐ రాజారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోసిగి వ్యాయామ ఉపాధ్యాయుడు పిడి. ఖలీల్ అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని దుద్ది గ్రామంలో మారమ్మ దేవర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా ఎస్ఐ రాజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం ఎస్ఐని, వ్యాయామ ఉపాధ్యాయుడిని, ఏపీడబ్ల్యూజే మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్‌ను, తదితరులను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు లక్ష్మణ, మహమ్మద్, వీరేష్,రమేష్ హనుమంతు, రామకృష్ణ, ఆనంద్, గోవిందు,బసయ్య తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH
STATE WAQF BOARD
(4" Floor, Imdad Ghar, Opp Head Post office: Kaleswararao Market, Vijayawada-1)
F.No.02/KNL/M/2022 Date:16-12-2022.
:: NOTIFICATION::
The Waqf institution namely Shah Muhammad Saheb Dargah situated at Gudur Village and Mandal, Kurnool District is a notified Waqf and got published in AP Gazette No. 43-A, Part-II, Dated 24-10-1963 at serial No.3018 in page No. 16 & 17. The institution is having attached landed property in TD No. 2806 covered in Sy No.83 to an extent of Ac.19.75 cts at Ponnakal (V) under the Towliath of (1) Hakim Bade Rasool Saheb. (2).Kasai Masoom Saheb, (3).Muhammad Jamal Saheb and (4). Kadthala Nabi Saheb. The Rule of Succession to the office of Mutawalli specified as Hereditary by custom".
A representation has been received from Sri.Syed Dada Basha, S/o. Syed Masoom Peer Saheb, H/o.2.73C, Ponnakal Village, Gudur Mandal of Kurnool District with a request to appoint him as Mutawalli to Shah Muhammad Saheb Dargah situated at Gudur Village and Mandal, Kurnool District U/sec. 63 of Waqf Act, 1995. Further the I.A Waqfs, Kurnool District also recommended the candidature of the applicant as Mutawalli to above said institution.
Therefore any person having claims / objections if any, may file before this office along with documentary evidence for appointment of Sri.Syed Dada Basha, S/o. late Syed Masoom Peer Saheb as Mutawalli to the subject Waqf institution and its attached properties U/sec.63 of Waqf Act, 1995 within a period of (15) days from the date of publication of this notification, otherwise the matter will be decided on merits on the basis of the documents available on record.
CHIEF EXECUTIVE OFFICER
ANDHRA PRADESH
STATE WAQF BOARD, VIJAYAWADA.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI.
I.A.NO. 139/2022
IN O.S.No. 12/2022.
Between:
H.Adi Narayana Reddy. ...Petitioner.
Versus.
Begari Baskar. ...Respondent.
To,
Begari Baskar S/o.Begari Narasapa, Business Man, Hindu, aged about 45 years, resident of Chagi Village, Musanapalli Post, Adoni Mandal, Kurnool District,
Cell No.7842148199 and 9133228189.
Adhar Card No.4128 6302 0573.
Whereas the above named petitioner/plaintiff has filed the above application requesting the Hon'ble Court to order attachment of the petition schedule mentioned property before Judgment. You are hereby noticed to appear before this Hon'ble Court on 29-12-2022 at 10-30 A.M to answer the above application either in person through an Advocate, failing which the matter will be heard in your absence and you will be made set exparte.
// BY ORDER OF THE COURT//
Date of Hearing: 29-12-2022.
Sd/- Sri P.Vadiraja,
Smt.G.Krishnaveni,
Advocates for Plaintiffs, Adoni.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRIT JUDGE: KURNOOL AT ADONI
O.S.No. 12/2022.
Between:
H.Adi Narayana Reddy. ..Plaintiff.
Versus.
Begari Baskar. ...Defendant.
To,
Begari Baskar S/o.Begari Narasapa, Busisness Man, Hindu, aged about 45 years, resident of Chagi Village, Musanapalli Post, Adoni Mandal, Kurnool District.
Cell No.7842148199 and 9133228189.
Adhar Card No.4128 6302 0573.
Whereas the above named Plaintiff has filed the above suit against you for recovery of suit amount. You are hereby summoned to appear in the Court either in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on 29-12-2022 at 10-30 A.M in the forenoon, answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.Take notice that in defaults of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.
// BY ORDER OF THE COURT//
Date of Hearing: 29-12-2022.
Sd/- Sri P.Vadiraja,
Smt.G.Krishnaveni,
Advocates for Plaintiffs, Adoni.

మహారాజ శ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
O.S.NO. 12/2022
L.వెంకటరామయ్య. ...వాది
-Vs-
శ్రీమతి. Y. దిశాగౌరి వగైరా. ...ప్రతివాదులు
1,2 ప్రతివాదులకు దావా సమన్లు
1. Y. దిశాగౌరి భర్త G.రఘునందన్,
2. G. రఘునందన్ తండ్రి శ్రీనివాసరావు
ఇద్దరు ఇంటి నెం. 63-62, చిదంబరావు వీధి, కర్నూలు
పై నంబరు దావాలో వాది ప్రతివాదుల నుండి దావా మొత్తము రూ. 68,54,000/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2 ప్రతివాదులు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 6-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 6-1-2023
C. లోకేశ్వరయ్య,
C.శాంతమూర్తి,
C. పవన్ కుమార్
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO. 514/2020
P. చాముండేశ్వరి. ...వాది
-Vs-
S. తవాసిఫ్ అవేజ్ తండ్రి పేరు తెలియదు,
వ్యాపారం, ఇంటి నెం. 87/687,
మాధవ నగర్, B.క్యాంపు కర్నూలు. ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 85,833/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 5-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 5-1-2023
N.B.బాబు
K.రామక్రిష్ణా,
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
మరియు
మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ : కర్నూలు
M.V.O.P NO.186/2022
వేముల రాఘవేంద్రా రెడ్డి. ...అర్జీదారు
-Vs-
A.P.S.R.T.C, Rep by its
మేనేజింగ్ డైరెక్టర్ మరియు
వైస్ చైర్మెన్ వగైరా. ...రెస్పాండెంట్లు
2వ రెస్పాండెంటుకు నోటీసులు
2. షేక్. అబ్దుల్ ఖాదర్ బాషా తండ్రి షేక్ ఉమర్ సాహెబ్, A.P.S.R.T.C డ్రైవర్, ఆదోని డివిజన్ Bus bearing no. AP02-Z-0562, R/o Plot no.99, స్టాంటన్ పురం, బాలాజీ నగర్, కర్నూలు.
పై నంబరు M.V.O.P లో అర్జీదారు తనకు రోడ్డు ప్రమాదములో జరిగిన గాయములకు నష్టపరిహారం రూ.3,00,000/- లు, ఇందుపైన ప్రమాదం జరిగిన రోజు నుండి 12% p.a ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 27-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 27-12-2022
S.V. క్రిష్ణా రెడ్డి,
అర్జీదారు పరం న్యాయవాది,
కర్నూలు.

క్యాండిల్ వెలిగించి క్రిస్మస్ సంబరాలను ప్రారంభిస్తున్న ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ , పోలీసులు

డిపిఒలో క్యాండిల్ లైటింగ్ సర్వీస్

పోలీసు సిబ్బందికి ఎస్పి క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

క్రిస్మస్ వేడుకల సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డిఐజి ఆఫీసు, డిపిఒ పోలీసు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో క్యాండిల్ లైటింగ్ సర్వీస్ నిర్వహించారు. ఈ క్యాండిల్ లైటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ఎస్పి సిద్దార్థ్ కౌశల్ కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. పెనియల్ ప్రార్ధనా మందిరం పాస్టర్ డెవిడ్ రాజ్ క్రిస్మస్ గీతాలు ఆలపించారు. ఎస్పి మాట్లాడారు...ఈ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మమస్ వేడుకలు అన్ని దేశాలలో ఉంటాయన్నారు. పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలన్నారు. జీసస్ (ఏసుక్రీస్తు) చరిత్ర గురించి మనకందరికి తెలుసన్నారు. పోలీసు సిబ్బందికి, పోలీసు కుటుంబ సభ్యులకు రాబోయే న్యూఇయర్, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు డి. ప్రసాద్, జి. నాగబాబు, డిపిఒ ఎఒ సురేష్ బాబు, ఎఆర్డిఎస్పి ఇలియాజ్ బాషా, ఆర్ఐ లు రవికుమార్, రమణ, సురేంద్రా రెడ్డి , సూపరింటెండ్లు, డిఐజి, డిపిఒ పోలీసు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

డయల్ యువర్ విద్యుత్ ఎస్కి 12 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్పిడిసిఎల్ ఎస్సి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమానికి 12ఫోన్ కాల్స్ వచ్చాయని ఎస్ఇ ఎం. ఉమాపతి తెలిపారు. ఇందులో ప్రధానంగా బిల్లులకు సంబంధించి ఒకటి, విద్యుత్తు లైన్లకు సంబంధించి ఒకటి, తరచూ విద్యుత్తు అంతరాయం గురించి (డిటి ఆర్ ఫైల్యూర్) ఒకటి, కొత్త సర్వీసు ఒకటి, వ్యవసాయ సంబంధించి ఒకటి ఇతరములు మూడు, ఫోన్ కాల్స్ వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. డబ్బులతో కూడినవి మాత్రమే ఆలస్యం అవుతుందని, మిగిలినవన్నీ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో పూర్తి చేయిస్తామని ఎస్ఇ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఇతో పాటు డి.ఇ విజయభాస్కర్ పాల్గొన్నారు.

శభాష్ పురంకు ఎమ్మెల్యే శ్రీదేవి రాక

తుగ్గలి: మండలం పరిధిలోని శభాష్పురం గ్రామపంచాయతీకి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఈనెల 22 నుంచి 24 వరకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటుందని వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ హనుమంతు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమంతు మాట్లాడుతూ 22న సాయంత్రం శభాష్ పురంలో మూడు గంటలకు, 23న పై చింతల కొండ, 24న దిగువ చింతల కొండ గ్రామాలలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామాంజనమ్మ, సర్పంచి పుష్పావతి, సర్పంచి గౌరవ సలహాదారు రవికుమార్, గోపాలు, సురేంద్ర పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున కెఇ ప్రభాకర్

ఘనంగా క్రీడాల సంఘాల క్రిస్మస్

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

కర్నూలు జిల్లా క్రీడా సంఘాలు అన్ని కలిసి క్రిస్టమస్ స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో మంగళవారం క్రిస్టమస్ వేడుక జరూపుకున్నారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్ , జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు పి.విజయ్ కుమార్, రెవ పి. వరప్రసాద్ , స్కేటింగ్ సంఘం కార్యదర్శి పి.సునీల్ కుమార్ , ఎం. విజయ కుమార్ , రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు హాకీ సంఘం సుధీర్ పాల్గొన్నారు. మొదట పాస్టర్ వరప్రసాద్ ప్రార్థనతో ప్రారంభించారు. క్రీస్తు లోకానికి వెలుగు అని లోక రక్షకుడు పుట్టాడని, క్రిస్టమస్ జరుపుకుంటామని అన్నారు. ప్రార్థనతో ముగించారు. అనంతరం కెయి ప్రభాకర్ మాట్లాడు తూ క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో క్రిస్టమస్ జరుపు కుంటారని అన్నారు. క్రిస్టమస్ కేక్ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో పిఇటి సంఘం కార్యదర్శి వెంకటేష్, చిట్టి బాబు , జిల్లా హ్యాండ్ బాల్ కార్యదర్శి రుద్రా రెడ్డి , ఎంఎండి. బాషా , పాల్విజయ్కుమార్ ,ఈశ్వర్ , నాగరాజు , పలు క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడకారులు పాల్గొన్నారు.

ఉన్నత ఉద్యోగాలకు నైపుణ్య శిక్షణ తోడ్పాటు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్

కళాశాలల విద్యార్థులకు ఆన్లైన్ జాబు ట్రైనింగ్ ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉపయోగపడుతుందని ఆన్లైన్ జాబ్ ట్రైనింగ్ జిల్లా నోడల్ ఆఫీసర్ రామకృష్ణ అన్నారు. వెంకటరమణ కాలనీ మొదటి లైన్లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో ఆన్లైన్ జాబ్ ట్రైనింగ్ పొందుతున్న కెవిఆర్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పొందడం పై అవగాహన కార్యక్రమాన్ని ఆన్లైన్ జాబ్ ట్రైనింగ్ శిక్షణా సంస్థ సందర్శనలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఆధునిక సాంకేతిక విద్య పై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఆన్లైన్ జాబ్ ట్రైనింగ్ కమిటీ సభ్యులు విజయ శేఖర్ సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కెవిఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు నవీన్, శివయ్య, లక్ష్మీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు రాయపాటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ వర్సిటీపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు తగదు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న పి.ఇక్బాల్ హుస్సేన్

ఉర్దు యూనివర్సిటీ పై, వైసిప ప్రభుత్వం చిన్నచూపు తగదని, ముస్లిం మైనార్టీలను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, అవాజ్ నగర కమిటీ అధ్యక్షులు, ఇస్మాయిల్ (బాబూ) కార్యదర్శి పి.ఇక్బాల్ హుస్సేన్, నగర నాయకులు ముహమ్మద్ షరీఫ్ అన్నారు. మంగళవారం ఉమ్మర్ అరబిక్ స్కూల్ ఎదురుగ వున్నా కార్యాలయంలో పత్రికా విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీల పట్ల నిర్లక్ష్య ధోరణిని విమర్శించారు. విభజన ఆంధ్ర అనంతరం ముస్లిం పాపులేషన్, అధికంగా నాటి ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉండేది కాబట్టి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నత విద్యకోసం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని కర్నూలులో 147 ఎకరాలతో ప్రారంభించారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు 2016 నుండి 2023 వరకు టిడిపి హయాంలో మూడేళ్ల వైసిపి హయాంలో నాలుగేళ్లు రెండు ప్రభుత్వాలు కలిసి చేసింది శూన్యంమని అన్నారు. ఎటువంటి సరిపడు గ్రాంట్స్ వైసీపీ ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయించడం లేదన్నారు. కేవలం జీతాలకు ఇస్తే మిగతా అభివృద్ధిఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధి ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. మొన్నటికి మొన్న కేంద్ర ప్రభుత్వం మెరిట్ స్కాలర్షిప్లను, మౌలానా అబుల్ కలాం ఆజాద్, స్కాలర్షిప్లను రద్దు చేసిందన్నారు. అసలే మైనార్టీలకు స్కాలర్షిప్లు ఇచ్చేదే లేదని తేల్చి చెప్పిందన్నారు. వైసిప ప్రభుత్వంలో జగన్ సంబందిత మంత్రులు , లోకల్ గా ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పళ్లెత్తు మాట మాట్లాడకపోగా,నేడు ఉర్దూ యూనివర్సిటీ కోసం ఇచ్చిన పొలాలకు ఎకరానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరు యూనివర్సిటీ కడుతున్నారు?ఎవరు డబ్బులు చెల్లించాలి ?ముస్లిం మైనార్టీల పట్ల వైసిపి ప్రభుత్వం లోగుట్టు పెరుమాళ్ళకే ఎరక అన్న చందంగా తయారయిందన్నారు. 2016 నుండి ఇప్పటివరకు ఎటువంటి రెగ్యులర్ పోస్టులు కేటాయించకపోగా తాత్కాలిక సిబ్బందితో నడుపుతున్నప్పటికీ ఉర్దు యూనివర్సిటీ భవనం బాడుగ చెల్లించలేని పరిస్థితుల్లో ఉందంటే ముస్లిం మైనార్టీల చదువు గురించి ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. తక్షణమే వైసిపి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించు చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ముస్లింల అభివద్ధి కోసం, వారి సంక్షేమం, కోసం నిరంతరం పాటు పడతాం అని చెప్తున్నా ఎమ్మెల్యేలు, మంత్రులు వైసిపి ప్రభుత్వానికి ఇది పరీక్షగా భావించి ముస్లిమ్ మైనార్టీల అభివృద్ధి కోసం, మెరిట్ స్కాలర్షిప్లను మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్కాలర్షిప్లను, ఉర్దూ యూనివర్సిటీకి ఫ్యాకల్టీని ఏర్పాటు చేసి పోస్టులను రెగ్యులర్ చేసి నిధులు ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ఆవాజ్ కమిటీతోపాటు, ఇతర దళిత, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాలను కలుపుకొని, వైసిపి ప్రభుత్వానికి మైనార్టీల పట్ల చిత్తశుద్ధి ఎంత ఉందో ప్రజల్లోకి తీసుకొని పోయి, ఆందోళన, పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫయాజుల్ కరీం, ఇలియాస్ పాల్గొన్నారు.

మూడు నెలల పెండింగు వేతనాలివ్వాలి

ఓటి లు, డే అండ్ నైట్ అలవెన్స్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నిరసన తెలుపుతున్న ఆర్టిసి కార్మికులు

ఎపిపిటిడి ఉద్యోగులకు గత మూడు నెలలుగా పెండింగులో ఉన్న ఒటి డేఅండ్నైట్ అలవెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎవి. రెడ్డి టు డిపో కార్యదర్శి మహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం కర్నూలు -1, కర్నూలు-2.. డిపోల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉదయం నుండి డ్యూటిలకు వెళ్లే ఉద్యోగులందరూ ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గేట్ మీటింగు ద్వారా కూడా మాడిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా మూడునెలలుగా ఆర్టిసి ఉద్యోగులకు పెండింగు ఓటి లు అండ్ డే నైట్/డేఔట్ అలవెన్సులు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. సిక్ అయిన వారికి మెడికిల్ లీవ్ మంజూర్ చేసి పెండింగు పెట్టిన జీతాలు చెల్లించాలన్నారు. కొత్త పిఆర్సి నిబంధనల మేరకు ఒకే పోస్టులో 6, 12, 18, 24, 30 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసిన అన్నికేటగిరీల సిబ్బందికి ఆటోమెటిక్ అడ్వాన్స్ స్కీమ్ (ఎఎఎస్) లు రెగ్యులేషన్-30 లో ఉన్నవారితో అందరికీ కలపాలన్నారు. విలీనం అనంతరం పదోన్నతులు, గ్రేడ్ వన్స్ ప్రమోషన్లు ఇచ్చిన 2096 మందికి ఉద్యోగులకు వెంటనే 11 వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ , నాన్-ఆఫరేషన్ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందికి చెల్లించాల్సిన మంత్లీ ఇన్సెంటివ్ను బకాయిలతోపాటు చెల్లించి, ఏ నెలకు ఆనెల ఇన్సెంటివ్ చెల్లించేలా చూడాలని కోరారు. పిటిడి ఉద్యోగులకు 2020-21, 2021-22 సం.లకు పెండింగ్ లో వున్న లీవ్ఎన్ క్యాష్మేంట్ను చెల్లించాలనీ,ఓటి డ్యూటీలకు మంత్లీ చెల్లించేందుకు ఇబ్బందులు ఉంటే ఏరోజుకు ఆరోజే ఓటి డబ్బులు చెల్లించి ఆదుకోవాలన్నారు. ఓటి డ్యూటి లకు ఒటి క్లైమ్ లు చెల్లించే ఇబ్బందులు ఉంటే ఓటి డ్యూటిలను అన్నింటిని 8 గంటలు లేదా స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా మార్పుచేయాలన్నారు. డిపిటిఒల వ్యవస్థ ఏర్పడిన తరువాత అప్పీల్స్, బదిలీలు పెండింగులో ఉన్నందున డెలిగేషన్ ఫవర్సు వెంటనే మంజూరు చేసి ఈసమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్టీసీలో రెగ్యులేషన్-30 లో పదోన్నతులు పొంది విధులు నిర్వర్తిస్తున్న అన్ని క్యాటగిరీల సిబ్బందిని రెగ్యుల చేయాలన్నారు. ఈ డిమాండ్లు పరిష్కరించాలని గేట్ మిటింగు నిర్వహించామని తదుపరి రాష్ట్ర కమిటి నుండి ఏకార్యక్రమానికి పిలుపువస్తే కార్యక్రమం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో టు డిపో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.మహేశ్వరరావు ఇయు జిల్లా కోశాధికారి ముత్యాల రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణార్జున రెడ్డి ,డిపో అధ్యక్షులు జివి రెడ్డి ముఖ్య సలహాదారు రామాంజనేయులు, కమిటి సభ్యులు కృష్ణ , వీరేష్, రామకృష్ణ , సుజయ్ రాజు, వీరన్న, డివి.గోపాల్, వెంకటేశ్వర్లు, వీరన్న ,, పద్మావతి, వెంకన్న, ప్రసాద్, వన్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్విఎం రావు, ఎన్ఎస్ నాయక్ కమిటీ సభ్యులు వై. సుధాకర్,100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

టిట్కో గృహాలకు త్వరితగతిన లోన్లు మంజూరు....!

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : టిట్కో గృహాలకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎపి మిషన్ డైరెక్టర్ మెప్మా వి. విజయలక్ష్మి అన్నారు. మంగళవారం కర్నూలు మెప్మా కార్యాలయంలో కర్నూలు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. పథక సంచాలకులు, మెప్మా, కర్నూలు , అనంతపురం వారు, ప్రధాన కార్యాలయం, మెప్మా, గుంటూరు సిబ్బంది , కర్నూలు , నంద్యాల జిల్లాల సిఎంఎం లు, సిఇఒలు , ఆర్పిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్నూలులో నిర్వహిస్తున్న టిడ్కో ఇళ్ళ లోన్ మంజూరు విషయం, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా ఆన్లైన్ వివరాలతో సరిచూసుకొని ఎస్హెచ్జిలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్నీ పథకాలకు సంబందించిన లబ్ధి మొత్తం సర్దుబాటు అయ్యే విధంగా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. జగనన్న మహిళా మార్టులపై ఆర్పిలకు అవగాహన కల్పించి, కర్నూలులో ఆర్పిలు జగనన్న మహిళా మార్టు పై వారి పరిధిలో వున్న ఎస్హెచ్జి మెంటర్స్లను ప్రోత్సహించి జగనన్న మహిళా మార్టు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. తదుపరి అన్ని బ్యాంకు బ్రాంచీలను సంబందించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. మిషన్ డైరెక్టర్ టిడ్కో ఇళ్ళు మంజురుకు లోన్లు మంజూరు చేయడంలో బ్యాంక్ వారి సహకారము అందించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మిగులివున్న లబ్దిదారులకు త్వరితగతిన లోన్ మంజూరు చేయాలని కోరారు. తదుపరి జగనన్న చేయూత పథకం కింద లబ్ది పొందిన, లబ్దిదారుల మొబైల్ వ్యాన్లో పచ్చళ్లను వి.విజయ లక్ష్మి, మిషన్ డైరెక్టర్, మెప్మా, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ వారు కొనుగోలు చేసి తదుపరి పచ్చళ్లను పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు పచ్చళ్లను , ఫలాలను పంపిణీ చేశారు.

రాష్ట్రంలో జగన్ జగనరంజక పాలన : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో నవరత్నాలు పథకాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి జనరంజకంగా పాలన చేస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటసాని రాంభూపాల్రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 32వ వార్డు 82వ సచివాలయం ముజఫర్నగర్ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కె.రాంభూపాల్రెడ్డి

దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు మిద్దె చిట్టెమ్మ, కాశపోగు జయరాముడు, నారాయణరెడ్డి, సుదర్శన్రెడ్డి, దండు లక్ష్మీకాంత్రెడ్డి, నాగలక్ష్మీరెడ్డి, నాయకులు వైజా బాలచంద్రా రెడ్డి, కల్లూరు జడ్పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సి శివ సందేపోగు, నాయకులు పెద్ద టేకూరు హనుమంతు రెడ్డి, పర్ల సుంకన్న, మాబుసా, ఎల్లయ్య, గోపినాథ్, ఇస్మాయిల్, ఉస్మాన్, షెక్షా వలి, రామన్న, గాబ్రియేల్, హోటల్ బాష, సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అప్పీల్ చేసుకునే అవకాశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం కింద 68 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు అప్పీలు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 472 గ్రామాల్లో రీ సర్వే జరుగుతోందన్నారు. 472 గ్రామాల్లో 19,54,833 ఎకరాల్లో వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి 5,58,274 ఖాతాలు ఉన్నాయన్నారు. 472 గ్రామాలకు గాను 68 గ్రామాల్లో 1,45,525 ఎకరాలకు సంబంధించి 41,560 ఖాతాలకు రీ సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 404 గ్రామాల్లో భూ రికార్డుల స్వచ్ఛీకరణకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన మొదలైందని, 90 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణ కోసం ప్రతి మండలంలో ఒక డిప్యూటీ తహశీల్దార్ ను ప్రత్యేకంగా నియమించామని కలెక్టర్ వెల్లడించారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల ఇంటి వద్దకే చేరుస్తున్న ఏకైక ప్రభుత్వం వైపిని అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీస్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు నగరంలోని స్థానిక బిర్లాగడ్డ 25వ వార్డ్ 63వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకొని వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ, గ్రామంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలన అభివద్ధి పరిపాలనలో ఎలాంటి లోటు లేకుండా ఉన్నామని గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. ఈ సచివాలయం పరిధిలో

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ఃఖాన్

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రతీ గ్రామానికి కోట్ల రూపాయలు ప్రజల అభ్యున్నతికి, మరియు అభివద్ధికి ఖర్చు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, వార్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బర్త్డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సఫియా ఖాతున్

ఘనంగా సఫియా ఖాతున్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి సఫియా ఖాతూన్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి రోజా వీధిలో తన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్ ఖాన్, మాజీ ఎంపి బుట్టా రేణుక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె వారితో కలిసి కట్ చేశారు. పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వికలాంగుడు రవికి వారి చేతుల మీదుగా ట్రైసైకిల్ను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రియాజ్ బాబా ఉర్దూ అకాడమీ స్టేట్ డైరెక్టర్ ఖాద్రి, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ విజయలక్ష్మి , మాజీ డైరెక్టర్ చెన్నమ్మ, వైసిపి నాయకులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

సఫియా ఖాతున్ బర్త్డే వేడుకలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సుధాకర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ వార్డు మునగలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కోడుమూరు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో ప్రజలను పలకరిస్తూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్ లెట్స్ ను అందించారు. ప్రభుత్వ కషిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో ఇళ్ల వద్దకే పథకాలు వచ్చేలా జగనన్న పాలన సాగుతోందని చెప్పారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు సంక్షేమ పథకాలు ఆగవని తెలిపారు. జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని జగనన్న మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, మాదన్న, ఎర్రపకీర, మహేష్గౌడ్, ఎల్లాగౌడ్, షేక్షావలి, రమేష్, సుంకన్న, కార్పొరేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఆస్పత్రుల అభివృద్ధికి సహక రించండి: ఎంపి సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఇఎస్ఐ కార్పోరేషన్ డైరెక్టర్తో మాట్లాడుతున్న ఎంపీ

జిల్లాలోని ఇఎస్ఐ ఆసుపత్రుల అభివృద్ధికి సహకారం అందించాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సింగారి సంజీవ్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం ఢిల్లీలోని ఇ ఎస్ఐ కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర కుమార్ ని కలిశారు. జిల్లాలోని ఈఎస్ఐ ఆసుపత్రులలోని పలు సమస్యలను వివరించారు. కర్నూలు నగరంలో కొత్త ఇఎస్ఐ హాస్పిటల్ ప్రతిపాదనలు వేగవంతం చేయమని కోరారు. ఆదోనిలో పాత ఇఎస్ఐ హాస్పిటల్ పునర్నిర్మాణం చేయాలని కోరారు. అందుకు డిజి అనుకూలంగా స్పందించారని త్వరలో రెండుఇఎస్ఐ ప్రజలకు అందుబాటులో వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ఆదోని ఎమ్మెల్యే ప్రతినిధిగా డి. నరసింహ మూర్తి పాల్గొన్నారు.

బదిలీలకు 6,759 మంది దరఖాస్తు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 6759 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన నిబంధనలు ప్రకారం ఈ దరఖాస్తులు చేసుకునే వారిలో 900 మంది మాత్రమే అర్హత సాధించారు. మిగిలిన 5859 మంది బదిలీలకు నామమాత్రంగా దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా మెడికల్ సర్టిఫికెట్లు , స్పౌజ్ క్యాటగిరి కింద దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల అన్ని రకాల పత్రాలను పరిశీలించి పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట్ రంగారెడ్డి మంగళవారం డిప్యూటీ డిఈఓ ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు.

బిసి భవన పనులను పరిశీలిస్తున్న టిడిపి బిసి సెల్ నాయకులు

పునాదులకే పరిమితమైన బిసి భవనం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైసిపి ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ చూపుతున్నదని టిడిపి బిసి సెల్ కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అన్నారు. మంగళవారం కర్నూలు నగరం బి క్యాంప్లో పునాదులకే పరిమితమైన బిసి భవన కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను టిడిపి బసి సెల్ రాష్ట్ర , జిల్లా నాయకులు తిరుపాల్బాబు, రామాంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా సత్రం రామకృష్ణుడు మాట్లాడుతూ బిసి సంక్షేమ కమ్యూనిటీ భవనాన్ని గత 3 1/2 సంవత్సరాలుగా పిల్లర్లకే పరిమితం చేసిందన్నారు. బిసి భవన్ కమ్యూనిటీ హాల్ కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 కోట్లు మంజూరు చేశారన్నారు. నేడు ఈ బిల్డింగ్ పునాదులకే పరిమితమై పిల్లర్లతో నిలిచిపోయిందన్నారు. ఇక్కడ నిర్మించిన పరిసరాలు పశువులకు, పందులకు, నిలయమై కంపచెట్లతో అధ్వానంగా మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కిట్టు, టిడిపి నాయకులు శ్రీధర్, విజయలక్ష్మి, అయ్యాత్ బి.నాగరాజు యాదవ్, చరణ్ యాదవ్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- 27న అన్ని రాజకీయ పక్షాల నాయకులతో సిఎం జగన్‌ను కలుస్తాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఈ నెల 27న అన్ని రాజకీయ పక్షాల నాయకులతో సిఎం జగన్‌ను కలుస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నంద్యాల జిల్లా కేంద్రంలోని శోభ ఫంక్షన్ హాల్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల విషయంలో అన్ని రాజకీయపక్షాలు అండగా నిలబడాలన్నారు. పత్తి, వేరుశనగ, టమోటా, ఉల్లి, మిరప అన్ని పంటల్లో రైతులకు నష్టం వాటిల్లిందని, వరి ధాన్యం బాగా పండిందనుకుంటే మాండూస్ తుఫాను వల్ల వరి రైతులు కూడా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు సీడ్ కంపెనీలు 32 ఉన్నాయని, ప్రభుత్వమే సీడ్ కంపెనీల విత్తనాలను సర్టిఫై చేసి మార్కెట్‌లో అమ్మగా, రైతులు కొని పంట నష్టపోతే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. నంద్యాలలో అధికార పార్టీ ప్రజాప్రతినిధే వీరికి నాయకుడని వినిపిస్తుందని, ఎవరిపై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. కొన్ని లక్షల రూపాయలు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు సీడ్ కంపెనీలతో కానీ, ఇన్సూరెన్స్ కంపెనీతో కానీ, ప్రభుత్వం కానీ ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టపోయారని, నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టపోయారని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ సోమన్న, వ్యకాసం నాయకులు సుబ్బారాయుడు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటార్ రాముడు, కాంగ్రెస్ పార్టీ నుండి చింతల మోహన్ రావు, చింతలయ్య, టిడిపి రైతు సంఘం నాయకులు నరేంద్ర కుమార్ రెడ్డి, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిపిఎం నాయకులు పుల్ల నరసింహులు, అనంతపురం జిల్లా నుండి పలువురు రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలుగు గంగ అధికారుల నిర్లక్ష్యం

- పొలాల్లోకి చేరిన నీరు - మినుము, మిరప పంటలకు నష్టం
- ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- ఎపి రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - ఆత్మకూరు

తెలుగు గంగల అధికారుల నిర్లక్ష్యం వల్ల మినుము, మిరప పంటలు నీటి మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని సిద్దాపురం చెరువు కింద ఉన్న పంట కాలువ వెంట నీటిలో మునిగిన పంటలను రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, జిల్లా నాయకులు వై నాగేంద్రుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.సుధాకర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగోడు తెలుగు గంగ అధికారులు గత పది రోజుల నుండి సిద్దాపురం చెరువు తూము దగ్గర బెండు అయిన గేట్లకు మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యం వహించడంతో నల్లకాలువ, కొత్త రామాపురం, బాపనంతపురం, ముష్టిపల్లి, సిద్దపల్లి, పెద్దనంతపురం, సిద్దాపురం, కరివేన తదితర గ్రామాల రైతులు మెయిన్ కాల్వ వెంట వేసుకున్న మినుము, మిరప పంటలు నీటి ప్రవాహం ఎక్కువై దెబ్బతిన్నాయని చెప్పారు. ఈ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించి ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సిద్దాపురం చెరువు తూము గేట్లు మరమ్మతులు చేసి రైతులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నల్ల కాల్వ రాముడు, జనార్దన్, బాపనంతపురం వెంకయ్య, శీను, కొత్త రామాపురం రామచంద్రుడు, చంద్రుడు, కౌలు రైతు రాముడు, చిన్న సోపెన్న, సుధాకర్, భాస్కరు, కిట్టమ్మ, నాగలక్ష్మి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న పుట్టినరోజు సందర్భంగా నేడు ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కోరారు. రక్తదానం ప్రమాణ పత్రాలను మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ పర్ల దస్తగిరిలతో కలిసి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు సిఎం పుట్టినరోజు సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 175 నియోజకవర్గాల్లో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు అత్యధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలన్నారు. నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, రెడ్ క్రాస్ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - డోన్

రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ చైర్మన్ ఎస్‌కె.షబ్బీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం డోన్‌కు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్.కె షబ్బీర్ హుస్సేన్, సెక్రటరీ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త రైల్వే కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని, రైల్వే డ్రైవర్లకు అనుకూలంగా ఉన్న పాత క్రూ బుకింగ్ లాబీని పాత స్థానంలోనే మళ్లీ ఉంచాలన్నారు. టిటిఈ స్లీపర్ డిపో శాంక్షన్ అయినా ఇంతవరకు ప్రారంభించలేదని, అదనపు స్టేషన్ మాస్టర్‌ను కాషన్ ఆర్డర్ కోసం లాబీలో కేటాయించాలని కోరారు. డోన్ స్టాఫ్ కోసం మెడిసిన్‌ను కావాల్సినంత అందుబాటులో ఉంచాలని, ల్యాబ్ ఫెసిలిటీ సౌకర్యం కూడా కల్పించాలన్నారు. ప్యాసింజర్ రైళ్లను డోన్ డిపో గార్డులకు కేటాయించాలని, దూర ప్రాంతాల నుంచి డోన్‌కు వచ్చే ప్యాసింజర్ల కోసం రిటైరింగ్ రూమ్, రైల్వే స్టేషన్‌లోని బ్యాంకు ఎటిఎం సదుపాయం కల్పించాలని కోరారు. రైల్వే కార్మికులకు సరైన క్వార్టర్స్ లేనందున కొత్తవి కట్టించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ట్రెజరర్ ప్రదీప్, వైస్ చైర్మన్లు ఎస్‌కె సుభాన్, ఎస్.కె మెహతా, ఓఎస్ మల్లికార్జున, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, ఐఎస్ రామకృష్ణ, ఇఫ్రాయిమ్, కోటి, శ్రీనివాసులు, నరేష్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు వినతిపత్రం అందిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలి

- సర్పంచుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలకలూరు పాపారావు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలి సర్పంచుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలకలూరు పాపారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెలుం గుహల ఆవరణలో ఉమ్మడి కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బి.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలకలూరు పాపారావు, ఉపాధ్యక్షులు సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఏ.సాంబశివరావు, కడప జిల్లా అధ్యక్షుడు కోనారెడ్డి శివచంద్రారెడ్డి, పలనాడు జిల్లా అధ్యక్షుడు అల్లబకాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులంతా హక్కులను కోసం జనవరి 5న విజయవాడలో సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగే సమావేశానికి సర్పంచులంతా హాజరై రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. సర్పంచుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోరాటం చేసి, హక్కులను కాపాడుకోవడం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో సర్పంచులకు ఓటు హక్కు ఉండేదని, ప్రస్తుతం ఓటు హక్కు కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 14,000 మంది సర్పంచులు ఉన్నారని, గౌరవ వేతనం మూడు వేల నుండి 15 వేల రూపాయలు పెంచాలన్నారు. సర్పంచులకు తిరుమల తిరుపతి దేవస్థానం నందు బ్రేకు దర్శన సౌకర్యం కల్పించాలన్నారు. రూ.20 లక్షల ఇన్సూరెన్స్, ఆరోగ్యశ్రీ సౌకర్యం కల్పించాలన్నారు. సర్పంచులకు బిల్లులు పెట్టిన వెంటనే మంజూరు అయ్యేలా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీలలో గ్రీన్ అంబాసిడర్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. సర్పంచ్ ఆధీనంలోనే సచివాలయాల కార్యకలాపాలు నిర్వహించాలని తెలిపారు. వాలంటరీలు, సిబ్బంది కూడా సర్పంచులకే ఉండాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు పీఎంఎఫ్‌ఎస్ లింకు ఉన్న కొత్త బ్యాంకు ఖాతాలోని డైరెక్టుగా కేంద్రం వేయాన్నారు. గడపగడప ప్రోగ్రాం కింద ప్రతి సమస్య పరిష్కారానికి నిధులు పరిష్కరించడానికి విడుదల చేసే 20 లక్షల నిధులను సర్పంచ్ పరిధిలో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకునే సమావేశానికి కర్నూలు జిల్లా నుండి సర్పంచులంతా వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సిఎం పుట్టినరోజు సందర్భంగా బెలుం గుహల ఆవరణలో మొక్కలను నాటారు.

కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు గురువిరెడ్డి మొలక రాజారెడ్డి, యాతం వెంకట్రామిరెడ్డి, ఎం ఈశ్వర్ రెడ్డి, తిప్పారెడ్డి, కంబగిరి స్వామి, ఉపసర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలకలూరు పాపారావు

శ్రీశైలం హుండీ కానుకలు లెక్కింపు

- రూ.3.85 కోట్లు ఆదాయం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం హుండీలలో భక్తులు చెల్లించుకున్న కానుకలను మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఇఒ లవన్న మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించిన యాత్రికులు గడిచిన 26 రోజులలో హుండీలలో చెల్లించుకున్న కానుకలను లెక్కించగా రూ.3 కోట్ల 85 లక్షల 45 వేల 858 నగదు వచ్చిందన్నారు. బంగారు 240 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, వెండి 9 కేజీల 580 గ్రాములు, విదేశీ కరెన్సీలు యూఎస్ఏ డాలర్లు 3524, యూఏఈ దిరహంస్ 140, సింగపూర్ డాలర్లు 75, యూరో 10, ఓమన్ బైసా 280, ఓమన్ రియాల్ 10, కెనడా డాలర్లు 45, న్యూజులాండ్ డాలర్లు 50, కెనయా డాలర్లు 5000, లభించాయన్నారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, శివసేవకులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఇఒ లవన్న

సిసి రోడ్డుపై క్యూరింగ్ కట్టలు ఉన్న దృశ్యం

సిసి రోడ్డుపై తొలగించని క్యూరింగ్ కట్టలు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు - కింద పడి పలువురికి గాయాలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సంత జుటూరు గ్రామం నుండి నారాయణపురం వెళ్లే ప్రధాన రహదారిలో కొత్తగా నిర్మించిన సిసి రోడ్డుపై క్యూరింగ్ కోసం ఏర్పాటు చేసిన కట్టలను కాంట్రాక్టర్ తొలగించకుండా అలాగే వదిలేశాడు. దీంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు, మోటార్ సైకిళ్లపై వెళ్తున్న వారు కిందపడి గాయాల పాలవుతున్నారు. క్యూరింగ్ కట్టలు సమయం దాటిపోయినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో తొలగించలేదు. అలాగే సిసి రోడ్డు సైడు బరంతి దాదాపు రెండు అడుగుల గోతి ట్రావెల్‌తో పూడ్చకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే రహదారిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీటి రోడ్డుకు అనుసంధానంగా దాదాపు 500 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నా ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ గాని ఎలాంటి బాధ్యత లేకుండా క్యూరింగ్ కోసం ఏర్పాటు చేసిన కట్టలను తొలగించకపోవడం గమనార్హం. సిసి రోడ్డు దాటిన తర్వాత నారాయణపురం రోడ్డుకు ఉండే వైన్‌షాప్ వద్దకు వెళ్లే మందుబాబులు కొందరు మద్యం సేవించి ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ కిందపడి గాయాల పాలయిన సంఘటనల ఉన్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సిసి రోడ్డుపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే క్యూరింగ్ కట్టలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, సిసి రోడ్డు సైడ్ బరంతి గ్రావెల్‌తో నింపాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - గోస్పాడు

గోస్పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తెనపల్లి ఆర్థన్ సైమన్ తెలిపారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆస్పత్రిలో అన్ని రూములు పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల వివరాలు, ల్యాబ్‌లోనే చేసే పరీక్షల వివరాల గురించి డాక్టర్ కాంతారావు నాయక్‌ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో నాడు-నేడు కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆస్పత్రికి అవసరమయ్యే బెంచీలు, స్టూళ్లు, ప్రాథమిక చికిత్సకు కట్లు వేయడానికి అవసరమైన సామాగ్రి, రికార్డులు, రిజిస్ట్రేషన్లు స్టేషన్ సామాగ్రిని సమకూర్చుకోవడానికి కమిటీ సభ్యులు ఏకగ్రీవం ఆమోదం తెలిపారు. కమిటీ కన్వీనర్ డాక్టర్ కాంతారావు నాయక్, కమిటీ సభ్యులు ఎంపిడిఒ సుగుణ, తహశీల్దార్ వై

మాట్లాడుతున్న నాయకులు వై.ఎల్లయ్య

ప్రభుత్వ రంగాల ప్రయివేటీకరణ తగదు : సిఐటియు

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేయడం తగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు వై.ఎల్లయ్య పేర్కొన్నారు. ఈ నెల 27, 28న జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని సాయి సిద్ధార్థ కళాశాలలో సిఐటియు డివిజన్ అధ్యక్షులు జీవీ సుబ్బయ్య అధ్యక్షతన ఆటో, వీఆర్‌ఏ, ఆశా, వివోఏ తదితర కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులను పెట్టుబడుదారులకు కట్టు బానిసలుగా చేస్తుందని అన్నారు. అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని చెప్పారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే ఐక్య ఉద్యమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆటో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, సిఐటియు మండల అధ్యక్షులు సోమశేఖరప్ప, నారాయణ, రామచంద్రుడు, వెంకటేష్, నరేంద్ర, ప్రతాప్, అంగన్వాడీ అధ్యక్షురాలు రోజా రమణి, రామేశ్వరి, వీఆర్‌ఏ అధ్యక్షుడు, బాలుడు, ఆశా వర్కర్ అధ్యక్షురాలు ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నియంత్రణలో అందరూ భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి - రుద్రవరం

హెచ్ఐవి నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ వర్ధనా ఆచారి విద్యార్థులకు హెచ్ఐవి, టిబిపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, లక్షణాలు, చికిత్స మార్గాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవిపై ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, ఔట్ రీచ్ వర్కర్, నాగేశ్వరి, మరియమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వర్ధనాచారి

ప్రజా సంక్షేమం కోరే నాయకుడు సిఎం జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజల సంక్షేమం కోరే ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని క్రిష్ణగిరి, చెర్లోకొత్తూరు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వంలో మూడున్నర సంవత్సరలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి పొందారో ఇంటింటికి వెళ్లి సంక్షేమ బుక్లెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రిష్ణగిరిలో రూ.12 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని, రూ. 10 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్డు, చెర్లోకోత్తూరులో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మానస వీణ, క్రిష్ణగిరి సర్పంచ్ ఒంటెద్దు సుజాత, వైసీపీ ఎస్‌టి సెల్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్, నాయకులు మాధవరెడ్డి, ఒంటెద్దు చిన్నపరెడ్డి, శివరామిరెడ్డి, నీలి శివ శంకర్, చిన్న రామ సుబ్బారెడ్డి, తిరుపాల్ రెడ్డి, యాగంటి రెడ్డి ,పెద్ద హుస్సేన్న, చంద్రశేఖర్ రెడ్డి, రమణయ్య గౌడ్, జయరామిరెడ్డి, నాగేశ్వరరావు, నాగశేషుడు, అబ్దుల్లా, పాపిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లేష్, అయ్యపు రెడ్డి,శేఖర్, రామకృష్ణా రెడ్డి, పాపా రాయుడు, చిన్న శేఖర్ రెడ్డి, శివ భాస్కర్ రెడ్డి, రామ మద్దిలేటి, మధు, మధు శేఖర్, రామ గోవింద్ రెడ్డి, గడ్డం హుస్సేనీ, దూదేకుల బాబయ్య, తోకల తిరుపాల్, చాకలి చిన్న లక్ష్మయ్య, చాకలి ప్రసాద్, నాయుడు, మధు ప్రకాష్, ఎంపిడిఒ శివరామయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు. **పాములపాడు :** అర్హులైన ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మండలంలోని వాడాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం నుండి కుటుంబాలకు అందిన పథకాలను వివరించారు. ప్రభుత్వానికి మద్దతు ఉండాలని ఆయన ప్రజలను కోరారు. కొంతమంది పక్కా గృహాలు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగస్తులు విధులు సక్రమంగా నిర్వహించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, సర్పంచ్ లత, వైసీపీ మండల నాయకులు రామలింగేశ్వర రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, ఏపీఎం అనురాధ, ఏపీవో విమలమ్మ, ఏవో పనిశ్వర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలీదేవి, నాయకులు శీలా రెడ్డి, ప్రతాపరెడ్డి, సర్పంచ్ చంద్రారెడ్డి, రాజన్న, స్వామి దాసు, జబ్బారు, బషీర్, అహ్మద్, సర్పంచ్ మౌలాలి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్ లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోగురు ఆర్థర్

బాల అకాడమీలో అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పేదరికం ఎదుర్కోవడానికి సంఘీభావ సంస్కృతిని, భాగస్వామ్య స్ఫూర్తిని ప్రోత్సహించడం చాలా ముఖ్యమని యుఎన్ జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 20ని అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కొలిమిగుండ్ల వాసి మృతి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

అనంతపురం జిల్లాలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొలిమిగుండ్ల వాసి మృతి చెందాడు. వివరాలు.. కొలిమిగుండ్లకి చెందిన ఏ.వెంకటేశ్వర్లు సొంత పొలం, కొంత మరి కొంత పొలం కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఒట్టి మిరపకాయ సాగు చేశాడు. తండ్రి వెంకటేశ్వర్లకు కొడుకు గురుస్వామి చేదోడు వాదోడుగా ఉండేవాడు. ఎప్పటి లాగానే గురుస్వామి (28) సోమవారం రాత్రి క్యాంపర్‌లో ఎండు మిరపకాయలు తీసుకొని హిందూపురానికి మార్కెట్‌కి తీసుకు వెళుతుండగా అనంతపురం జిల్లా ధర్మవరం దగ్గర ఎన్‌హెచ్ గేట్ సమీపంలో టైరు పేలడంతో కిందికి దిగి టైర్ మారుస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో గురుస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. గురుస్వామికి భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

వస్తు సేవల ఫోరంపై అవగాహన సదస్సు

పాణ్యం : వస్తువుల నాణ్యత, పరిమాణం, శక్తి స్వచ్ఛత, ధర గురించి తెలుసుకునే హక్కు ప్రతి వినియోగదారునికి ఉందని నంద్యాల జిల్లా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు అమీర్ భాష తెలిపారు. జాతీయ వినియోగదారుల రక్షణ సంఘం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వస్తు సేవలు రక్షణ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి హుస్సేన్ బి, ఎంపీడీవో దస్తగిరి, డిటి రామసుబ్బారెడ్డి, ఈఓఆర్‌డి భాస్కరరావు, సంఘం కన్వీనర్ శ్రీనివాసులు, ఈవో అనురాధ, సచివాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని పంచముపేటకు చెందిన అచ్చమ్మ(50) విద్యుత్ షాక్ కొట్టి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. అచ్చమ్మ ఇంటిలో సున్నం పూస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఋతి చెందింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ నాయక్ తెలిపారు.

ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 12వ సచివాలయ పరిధిలో 20వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించడంలో జగనన్న పాలన ముందుందన్నారు. అనంతరం వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ, కుమ్మరి రాజు, కౌన్సిలర్లు బోయ కళావతి, చలం వెంకటేశ్వరమ్మ, బద్దల సుబ్బలక్ష్మి, ఆర్ట్ రమణ, దారా హరినాథ్ రెడ్డి, సుంకన్న, నాయకులు న్యాయవాది నరసింహుడు, అశోక్, జాకీర్, భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

పాములపాడు : గ్రామాలలో పొదుపు మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా పాములపాడు ఐకెపి (వెలుగు) కార్యాలయంలో మంగళవారం మండల మహిళా సమైక్య సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఏపీఎం అంబమ్మ, అనురాధ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ విజన్ బిల్డింగ్ లో భాగంగా జిల్లాలో ఆరు మండలాలు ఎంపిక చేశారని, అందులో పాములపాడు ఉందన్నారు. మహిళలు సొంతంగా గ్రామాలలో గ్రామ ఐక్య సంఘం పరిధిలో సమావేశమై చిన్న చిన్న పరిశ్రమలు పేపర్ ప్లేట్లు తయారీ, రైతులకు సంబంధించిన వ్యాపారాలు తదితర వాటిపై చర్చించుకుని వారు ఓ విజన్‌తో ఎంపిక చేసుకున్న వ్యాపారాలకు ఐక్య సంఘం ద్వారా నిధులు తీసుకొని అభివృద్ధి చెందేందుకు వారి పరిధిలో నిధులు సరిపోయినట్లైతే బ్యాంకు ద్వారా లోన్ తీసుకొని అభివద్ధి చెందేందుకు శిక్షణ ఇవ్వడమే విజన్ బిల్డింగ్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సీసీలు సౌభాగ్య, మనోహర్, నాగమణి పాల్గొన్నారు.

జిల్లా ఆర్మ్‌డు రిజర్వు డిఎస్‌పిగా కె.శంకరయ్య

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లా ఆర్ముడు రిజర్వ్ (ఏఆర్) విభాగానికి డీస్పీగా కే శంకరయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీకే రఘురవీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. కె.శంకరయ్య విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో డిఎస్పీగా పని చేస్తూ నంద్యాల జిల్లాకు బదిలీపై వచ్చారు.

పిఇటి బాషాకు హెచ్‌ఎం అభినందన

సంజామల : నెల్లూరులో ఈనెల 16 నుంచి 18 వరకు జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో జావిలిన్ త్రో, హై జంప్‌లో ద్వితీయ స్థానము సాధించి 2023లో కోల్‌కత్తాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిఇటి బాషాను ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

శిరివెళ్ల : శిరివెళ్లలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అవార్డులు కైవసం చేసుకున్న వారికి మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీతలు మాభాష, గోపీకృష్ణ నాయక్, శ్రీకృష్ణుడు తదితరులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు శాలువలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇబ్రహీం, శిరీష, సుందరయ్య, గోవింద రాజమ్మ, చంద్రలీల, ప్రసాద్, శ్రీనివాసులు, రేణుక, జయరాముడు, కృష్ణారావు, సౌజన్య కుమారి, దేవి హిల్డా, బోధనేతర సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలను సీజ్ చేయాలి

నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న నారాయణ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని పాఠశాలలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల డిఇఒ అనురాధకు వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముందస్తుగా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ, ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న నారాయణ పాఠశాలలను సీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

- బిసి ఇందిరా నివాళి

బనగానపల్లె : మండలంలోని పసుపల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మొట్టె రామయ్య (75) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకయానికి పూలమాల వేసి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, నాయకులు బాలనాయుడు, షేక్షావలి, కామేష్, కార్యకర్తలు ఉన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు ఏద్దుల వెంకటేశ్వర్లు కుమారుడు గురుస్వామి (28) రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిన వెంటనే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి వారి ఇంటికి వెళ్లి భౌతికకయానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌కు కుర్చీలు విరాళం

బేతంచెర్ల : మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్-2 స్కూల్‌కు ఆ గ్రామ నివాసి బడిగారా మల్లికార్జున కుర్జీలు, ప్లాస్టిక్ చాపలను విరాళంగా మంగళవారం అందజేశారు. ముందుగా అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం టీచర్ ఎన్‌కె నాగలక్ష్మి, సహాయకురాలు చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రేణుక, శిరీష, లక్ష్మి, మాధవి, సుమారాణి, నారాయణమ్మ, హుస్సేన్ బి, రాజేశ్వరి బాయ్, భారతి భాయ్, అలివేలు, అంజలి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సీమ పిలుపు బహిరంగ సభను జయప్రదం చేయండి

నంద్యాల అర్బన్ : ఆదోనిలోని రిక్రియేషన్ క్లబ్ మైదానంలో ఈ నెల 22న జరిగే సీమ పిలుపు బహిరంగ సభను జయప్రదం చేయాలని రాయలసీమ కళావేదిక, కుందూ పోరాట సమితి నాయకులు కోరారు. మంగళవారం రాయలసీమ కళావేదిక కార్యాలయ ఆవరణంలో నాయకులు అప్పపొగుల వెంకటసుబ్బయ్య, కామని వేణుగోపాల్ రెడ్డి, తిరుపెంరెడ్డిలు సీమ పిలుపు బహిరంగసభ కర పత్రాలను, వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కరీంబాష, జిల్లా అధ్యక్షులు సి.బాలయ్యలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి : ఎమ్మెల్యే

బనగానపల్లె : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఆళ్లగడ్డ : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, డోన్ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ కుమార్,, ఎంపీడీవో శివ రామయ్య, తహశీల్దార్ రామకృష్ణలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి రోజు క్రీడా పోటీలు, రెండవ రోజు మొక్కలు నాటే కార్యక్రమం, మూడవరోజు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమవతి, నందివర్గం ఎస్సై రామాంజనేయ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుల్లారెడ్డి, ఏపీవో హరికృష్ణ, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి, నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, ఎర్రగుడి సుబ్బారెడ్డి, యనకండ్ల సుబ్బరాయుడు, చౌడయ్య తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** సిఎం జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని షాదీఖానా ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, నాయకులు నాగభూషణంరెడ్డి, పోస్ట్ ప్రసాద్, సట్టి.రాజశేఖర్, కౌన్సిలర్ ఆర్ట్.రమణ తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** మండలంలోని ఖాదరబాదర గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం మొక్కలు నాటారు. మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్, వైసిపి నేత బసాపురం అబ్దుల్ సలాం, మాజీ ఎంపీటీసీ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భర్త నాయక్ ముజఫర్ హుస్సేన్, సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, జింకల నాగన్న, ఉపసర్పంచ్ బసాపురం ఇంతియాజ్, దోర్నిపాటి రఫీ, అలయ చైర్మన్ దాధి రెడ్డి తిమ్మ రాయుడు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జగనన్న కాలనీలో స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ డి.నూర్ హాఫీస్ మొక్కలు నాటారు. **చాగలమర్రి :** ప్రతి ఒక్కరూ విరివిగా చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల భిజేంద్రారెడ్డి, మాజీమంత్రి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో గల బర్డ్స్ విద్యాసంస్థల ఆవరణలో నంద్యాల జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న పచ్చ తోరణంలో భాగంగా వీరు మొక్కలను నాటారు. బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజారావు, రేంజర్ శ్రీపతి నాయుడు, డిఆర్‌ఓ ముర్తుజా, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపిపి వీరభద్రుడు, వైస్ ఎంపిపి ముల్లా రఫీ, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబూలాల్, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారెడ్డి, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు, పెద్ద వంగలి సర్పంచ్ బంగారు షరీఫ్, ఫారెస్టర్లు, బర్డ్స్ అడ్వైజర్ బాలకృష్ణ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** పదవి ఉన్నా లేకపోయినా ప్రజలతోనే చల్లా కుటుంబం కలిసి ఉంటుందని దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి సతీమణి జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి అన్నారు. అవుకు పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాల ప్రిన్సిపల్, మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల సచివాలయం ముందు, కస్తూర్బా స్కూల్ ఆవరణంలో మాజీ జడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంపీడీవో సుబ్బరాజు, మాజీ జడ్పిటిసి ఉదయ భాస్కర్ రెడ్డి, నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, ఉమ్మాయిపల్లి సర్పంచ్ రాజారెడ్డి, నాయకులు చింతలాయిపల్లి సర్పంచి లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ ఎంపిటిసి జయ రామ కృష్ణయాదవ్, వెంకటసుబ్బయ్య, గోపాల్ రెడ్డి, ఈఓఆర్డి తహెరా హుస్సేన్, ఏపీఓ గంగన్న పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల ఎస్బిఐ కాలనీ వద్ద ఉన్న చెరువు కట్టపైన ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని నారాయణపురం గ్రామంలోని సచివాలయం వద్ద మండల అటవీ అధికారి నాసిర్ ఝూః ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జెడ్పిటిసి రామ తులసమ్మ, ఎంపీటీసీ వెంకటమ్మలు మొక్కలు నాటారు. పంచాయతీ సెక్రటరీ శేషకుమారి, ఎఫ్ఎస్ఓ రవి నాయక్, ఎఫ్బిఓలు ప్రసన్న, మదార్, రమణ, స్థానికులు విష్ణువర్ధన్, భాస్కర్ పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి మొక్కలు నాటారు. బోరెడ్డి కృష్ణా రెడ్డి, బోరెడ్డి రాము, బషీర్, కొండయ్య, సోమశేఖర్, పూజారి శ్రీను, వలి, అంజి, ఉమేష్ యాదవ్, ఖాజా పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో ఉమ్మడి జిల్లాల నియోజకవర్గ పరిశీలకులు గుండ్లకుంట్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మొక్కలను నాటారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సురేంద్ర, రమేష్ గౌడ్, బద్రి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** మండలంలోని గోలీమానుకొండ తండా గ్రామం సమీపంలోని మోడల్ స్కూల్ ఆవరణంలో గోరుమానుకొండ సర్పంచి కోడె వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ రెడ్డిలు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ షమీన, ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రవరం : రుద్రవరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, జెడ్‌పిహెచ్ హైస్కూల్ ఆవరణంలో వైసిపి సీనియర్ నాయకుడు, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డిలు మొక్కలు నాటారు. ఎంపీడీవో మధుసూదన రెడ్డి, ఎంపీపీ మబ్బు బాలస్వామి, కోటకొండ సర్పంచ్ వెంకటేష్, నర్సాపురం మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, పెద్ద కంబాలూరు నర్సిరెడ్డి, వైసిపి నాయకులు జాకీర్ హుస్సేన్, బైరి బ్రహ్మం, నెంబర్ వన్ హుసేని, గఫూర్ సాహెబ్, ఖాదర్ బాషా, ఎరువ కృష్ణమూర్తి, కొల్లం కేసి నరసింహులు తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని నెరవాడ ఎస్టీ గురుకుల పాఠశాల ఆవరణంలో టిటిడి పాలకమండలి సభ్యులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, యువనాయకుడు కాటసాని శివనరసింహరెడ్డిలు మొక్కలు నాటారు. నియోజకవర్గ పరిశీలకులు గోకుల్ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బి, మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్పంచు పేరుమాళ్ళ శేషన్న మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు రషీద్, పీడి కృష్ణ, పిఈటి రాగన్న, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఆత్మకూరు రేంజర్ పట్టాభి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ మొక్కలు నాటారు. అటవీశాఖ అధికారులు జ్యోతి స్వరూప్, గురువయ్య, రాంబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యాసాగర్ పాల్గొన్నారు.

నంద్యాల : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శిల్పా

శిరివెళ్ల : మొక్కలు నాటుతున్న ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం

పగిడ్యాల : మొక్కలు నాటుతున్న సర్పంచి పెరుమాళ్ళ శేషన్న

ఆత్మకూరులో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ ఆసియా

వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు : కెవిపిఎస్, ఎపిజిఎస్

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 27 రకాల దళితుల సంక్షేమ పథకాలు రద్దయ్యాయని, స్వయంగా ప్రభుత్వ అధికారులే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరుగారుస్తుంటే దళితులకు రక్షణ ఎక్కడ ఉందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నరసింహ నాయక్‌లు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం దళిత కాలనీలలో దేవాలయాలు నిర్మించే బాధ్యతను ఆర్ఎస్ఎస్ సంస్థలకు అప్పగించిందని, కొత్తగా నిర్మిస్తే కుల వివక్షత అంతమైపోతుందా, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు దళిత క్రైస్తవులను ఘర్ ఆపస్ పేరుతో మతమార్పిడులకు పాల్పడేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేస్తుందన్నారు. దళితులు మతం మారినంత మాత్రాన వారి వివక్ష, అంటరానితనం పోతుందా అని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వంత పాడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న దళిత ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు కనీసం మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సంజామలలో భారీ పొగ మంచు

- ప్రయాణికులకు ఇబ్బంది

ప్రజాశక్తి - సంజామల

మండలంలో గత మూడు రోజుల నుంచి తెల్లవారు జామున 4 గంటల నుంచి ఉదయం దాదాపు 9 నిమిషాల వరకు పొగ మంచు కురుస్తుంది. దీంతో రహదారులపై వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు. సంజామల, యగ్గోని, కానాల, ముదిగేడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఉదయం నడిచి వెళ్లాలన్నా, వాహనాలపై వెళ్లాలన్నా ఎనిమిది గంటల తర్వాతనే ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పూతకు వచ్చిన శనగ పంట ఈ పొగ మంచు వలన వాడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పూత వాడిపోతే పంట దిగుబడి తగ్గుతుందని రైతులు నాగరాజు, భాష, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు తెలిపారు.

సంజామలలో కురుస్తున్న పొగ మంచు

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలి

- డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ఆ పార్టీ డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని 16, 17వ వార్డులలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మవరం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేద ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను గాలికి వదిలేసి, అక్రమంగా సంపాదించుకోవడమే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ఈనాడు ఉద్యోగ అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు పోయే పరిస్థితిని తెచ్చింది వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి విజయ్ భట్, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖర్జున, మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, నియోజకవర్గయువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, గోవింద రెడ్డి, పెద్ద కాంత్, ఉడుములపాడు నాగేంద్ర, తెలుగు యువత కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, బిసి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, ఉపాధ్యక్షులు జిలేబి ధను, శేఖర్, మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, లారీల భాష, ఖాదర్, వేంకటేష్ చౌదరి, మయూర్ గౌడ్, మురళీ, డాన్ శ్రీను, జావీద్, హారణ్, అలీ, మాభాష, లాల్ భాష, లాయర్ శ్రీను, ముంగమూరి మదన్, నజీర్ అహ్మద్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డౌల, బోయ వీరాంజనేయులు, గౌండా వలి, షాషా, గంధం చరణ్, ఖాజా, నభి తదితరులు పాల్గొన్నారు. **సిరివెళ్ల :** వైసీపీ నాయకులు ప్రజల సమస్యలు పక్కన పెట్టి అక్రమ సంపాదనపై పడ్డారని టిడిపి ఆళ్లగడ్డ నియోజకవర్గ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శిరివెళ్లలోఇన 2వ వార్డులో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యమగుర్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. సూరారమ లింగమయ్య, తెలుగు యువత కార్యదర్శి అబూబకర్ సిద్ధిక్, ఎండి రఫీ, బాలచంద్రుడు, శ్రీనివాసులు, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్యాపిలి :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గుల పాలన నడుస్తుందని టిడిపి బిసి సాధికారత చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ విమర్శించారు. మంగళవారం ప్యాపిలిలోని 8వ వార్డులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసి సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సుంకయ్య, నియోజవర్గ ఉపాధ్యక్షులు నాగేంద్ర, కోదండ రామయ్య యాదవ్, గండికోట పెద్ద రామాంజనేయులు, చెల్లా వీరాంజనేయులు, మాజీ ఎంపీటీసీ, రాచర్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు పూజారి శివ కిషోర్, పూజారి వెంకటేసు, రామాంజనేయులు, కొండయ్య, నరేంద్ర, ఐ టీడీపీ మండల అధ్యక్షులు చెల్లా అనుదీప్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల నగర పంచాయతీలో చెత్త పన్ను నెలకు 60 నుండి 100 రూపాయలు పైన వసూలు చేయడం దారుణమని టిడిపి మండల కన్వీనర్ ఉన్నం నాగయ్య, పట్టణ కార్యదర్శి సెక్షావలి చౌదరి అన్నారు. బేతంచర్ల నగర పంచాయతీలోని 8వ వార్డు కొత్తపేటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల నాయకులు చంద్రశేఖర్ చౌదరి భీమారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు చౌదరి, ముస్లిం మైనార్టీ నాయకులు జాకీరుల్లా బేగ్, బుగ్గాణపల్లి రమేష్, ఫయాజ్, రేగటి భీమారెడ్డి, మలిపెద్ది నాగేశ్వర్రెడ్డి, కౌన్సిలర్ రామ్మూర్తి, నంద్యాల మధు, లోకేష్ గౌడ్, జీవన్ చౌదరి, ఆవుల రామకృష్ణ, రామచంద్రుడు, కానాల అంజి, తిమ్మరాజు, శ్రీరాములు, వెంకటస్వామి, రామనాయుడు, సెటిల్మెంట్ శెట్టి, శ్రీధర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

మాండూస్ బాధిత రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మిడుతూరు

మాండూస్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు పంట నష్టపరిహహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మిడుతూరులోని సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఈ సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిన్న పత్తి, కంది ,మొక్కజొన్న, సెనగ, పొగాకు, ఉల్లి, మిరప, వరి తదితర పంటలకు ఎకరాకు రూ. 25 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి టి. ఓబులేసు, నాయకులు జయరాముడు పాల్గొన్నారు.

మాండూస్ బాధిత రైతులను ఆదుకోవాలి : ఎఐకెఎస్

బేతంచెర్ల : మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐకెఎస్ జిల్లా నాయకులు వి.లంక సుబ్బరాయుడు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ రహమతుల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం, కొత్తపల్లి గ్రామాలలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను ఎఐకెఎస్, సిఐటియు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుఫాన్ వల్ల మినుము, పెసర, కంది, శనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఎకరాకు 20 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని చెప్పారు. నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నీలి రాంబాబు, కృష్ణ, కృష్ణన్న, కిలారి రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, దేవర మద్దిలేటి స్వామి, ఈశ్వరయ్య, రామ తిమ్మారెడ్డి, వెంకటసుబ్బయ్య, రఫీ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనమివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రభుత్వ స్కీముల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకుడు బాల వెంకట్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు మండల నాయకురాలు జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆశ, అంగన్వాడి, వీఆర్ఏ, స్వచ్ఛభారత్, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28న నంద్యాలలో జరిగే సిఐటియు జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రుద్రవరం నూతన మండల కమిటీ అధ్యక్షులుగా సుజాత, కార్యదర్శిగా సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా జయలక్ష్మి, కృపావతి, సహాయ కార్యదర్శిగా మనోజ, గంగయ్య, పీర్ బై, సువర్ణ, కమిటీ సభ్యులుగా విజయభాస్కర్, సుశీలమ్మ, నరసింహ, సరస్వతి, సువర్ణ, లక్ష్మయ్య, జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాడు-నేడు పనులను ఎంపిడిఒ పరిశీలన

శిరివెళ్ల : మండలంలోని వీరారెడ్డి పల్లెలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, సర్పంచి మందాల రాధిక శివారెడ్డి పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వంట ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. పంచాయితీ సెక్రటరీలు షరీఫబి, రామసుబ్బారెడ్డి, సచివాలయం, వార్డు వాలంటరీ రామాంజనేయులు, వాల్మీకి పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్రం : ఆవాజ్

నంద్యాల అర్బన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసిందని, రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని ఆవాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ మస్తాన్‌వలి మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. దేశంలో సిఏఏ చట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం మైనార్టీలను రెండో జాతీయ పౌరులుగా గుర్తించాలని ఆలోచన చేయడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా హిందీ భాషను అధికారికంగా ప్రవేశపెట్టి హిందీ వచ్చిన వారికి మాత్రమే విద్య, ఉద్యోగాల్లో అర్హతలని చెప్పి, మిగతా వారిని రెండో జాతి పౌరులుగా గుర్తిస్తామని చెప్పడం తగదన్నారు. కేంద్రం ఆలంభిస్తున్న ప్రజా, కార్మిక, ఉద్యోగ, యువజన, విద్యార్థి, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

సంచార వాహనాలతో పశువులకు మెరుగైన చికిత్స

పగిడ్యాల : వైఎస్ఆర్ పశు సంచార వాహనాల వల్ల పశువులకు మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాతకోట గ్రామంలో పశువులకు అత్యవసర చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువు మూడు రోజుల నుంచి ఏమి తినడంలేదని 1962కు ప్రాతకోట గ్రామానికి చెందిన వారు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వచ్చి చికిత్స అందించామన్నారు. అత్యవసర శస్త్ర చికిత్స చేయాల్సి వస్తే నందికొట్కూరు పశు వైద్యశాలకు వాహనంలో పశువును తీసుకెల్లి చేసి అనంతరం యజమాని ఇంటి వద్దకు తరలిస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పశువైద్యాధికారిణి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి యాజమాన్యం మొండి వైఖరి వీడాలి

డోన్ : ఆర్టీసీ కార్మికుల అలవెన్స్‌ల విధానంలో ఆర్టీసీ యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ డోన్ డిపో సెక్రటరీ ఐవిఆర్.రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డోన్ ఆర్టీసీ డిపో గేటు ఎదుట కార్మికులు ఎర్రబాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఓవర్ టైం డ్యూటీ అలవెన్స్, నైట్ అవుట్ అలవెన్స్‌లు మూడు నెలల నుండి చెల్లించకుండా జాప్యం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. 2018 పే స్కేల్‌ను వర్తింపజేయాలని, సిక్ చేసిన కాలానికి అదే నెలలో మెడికల్ లీవ్‌లు మంజూరు చేయాలని, డిపిటిఓ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న అప్పీల్స్, ప్రమోషన్లు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమణారెడ్డి, రీజనల్ నాయకులు బికే నాయుడు, గ్యారేజ్ సెక్రెటరీ దాసు, ఇస్మాయిల్, చంద్ర, ఎడిసి రంగస్వామి సింగ్, కుమార్, సత్యనారాయణ, ఎస్ఎం.భాష తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో అలసత్వం వద్దు : కమిషనర్

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలో పారిశుధ్య పనులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి కార్మికులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని నడిగడ్డ-01 (3వ వార్డు)లో పారిశుధ్య పనులను ఆయన వార్డు కౌన్సిలర్, ఏఈ , శానిటేషన్ మేస్త్రిలతో కలిసి పరిశీలించారు. చెత్త చెదారం లేకుండా వార్డులను శుభ్రంగా ఉంచాలని కమిషనర్ సూచించారు.

హుండీ కానుకలు లెక్కింపు

గడివేముల : మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు హుండీలో చెల్లించుకున్న కానుకలను మంగళవారం అలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ గోపాలయ్య, ధర్మకర్తలు వెంకటరమణ ఆధ్వర్యంలో లెక్కించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20 వేల 426 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి తెలిపారు. పర్యవేక్షణ అధికారి నాగప్రసాద్, ఆలయ సిబ్బంది రమణ, అర్చకులు శ్యామ్ సుందర్ శర్మ, గిరిధర్ శర్మ, మండల కో ఆప్షన్ ఎంబర్ హుస్సేన్ బాషా పాల్గొన్నారు.

హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. NO -175 / 2019
ఆర్.కె. శివమహేశ్వరమ్మ. ...వాది
VS
తాళంకి ఆది శేషయ్య.
...ప్రతివాది
అడ్రస్ :
తాళంకి ఆది శేషయ్య S/o రామచంద్రయ్య
పెండేకంటి నగర్, బనగానపల్లె.
సమన్లు
పై కోర్టులో వాది నీపైన ప్రామిసరీ నోటు అప్పు రాగోరి దావా దాఖలు చేసి ఉన్నారు. అందు నిమిత్తం నీకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట 28 - 12- 2022 వ తేదీన ఉదయం 10-00 గంటలకు మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అక్షేపణపలు తెలుపు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించ బడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా 28-12 -2022
ఇట్లు
మునగల పరశురామిరెడ్డి,
వాదిపరం అడ్వకేటు,